విశాలాంధ్ర

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 8 పేజీలు

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : నీటి తీరువా పన్నుల వసూళ్లలో ఇరిగేషన్ కాలువ కింద ఒక పంట, రెండు పంటల సాగు విస్తీర్ణం అనుసరించి ఉండాలని, గతంలో నిర్ధారణ చేసిన విస్తీర్ణం అనుసరించి లక్ష్యాలు నిర్ధారించడం జరిగిందని, వాటికి కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం క్షేత్ర స్థాయి రెవెన్యూ అధికారుల సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, డిఆర్వో టి. సీతారామమూర్తిలతో కలిసి కలెక్టరు రెవెన్యూ అంశాలు, పీజీఆర్ఎస్, రీ సర్వే లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మండల వారీగా వాటర్ యూజర్స్ అసోసియేషన్ వివరాలు ప్రచురించాలన్నారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నీటి తీరువా పన్నుల వసూళ్ల పై వ్యక్తిగత పర్యవేక్షణ చెయ్యడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 2,80,000 ఎకరాల ఆయకట్టు పరిధిలో సాగు విస్తీర్ణం ఉన్నట్లు వాటికి సంబంధించి రూ.2,84,51, 378 మేర పన్నులు వసూలు చెయ్యాల్సి ఉందన్నారు. ప్రతి నెలా నిర్వహిస్తున్న రివ్యూ రెవిన్యూ అధికారుల సమావేశం వచ్చామా వెళ్ళామా అనే రీతిలో కాకుండా ఫల వంతమైన దిశలో నిర్వహించాల్సి ఉందన్నారు. గత సమా వేశంలో తీసుకున్న సూచనలను సలహాలను తదుపరి సమావేశానికి చేరుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంల ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, హౌసింగ్ పిడి ఎస్.భాస్కర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి బి.లక్ష్మీనారాయణ, కలెక్టరేట్ ఏవో అలీ, 19 మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - అల్లవరం : బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరంలో ఇసుక అక్రమ రవాణాను అధికారులు పట్టించుకోవడం లేదు. అల్లవరం, ఓడలరేవు, కొమరగిరిపట్నం సముద్రం తీరంలో ఇసుక రాత్రి సమయంలో అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ట్రాక్టర్లు అతివేగంగా తిరగటం వలన ▶మిగతా 2లో..

ఉగ్రదాడిలో మృతులకు నివాళి

సీపీఐ కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర- నూజివీడు :కాశ్మీర్లో ఉగ్రవాదుల దుశ్చర్యలను ఖండిస్తూ ,కాల్పులలో మృతి చెందిన మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నూజివీడు అమర్ భవన్ నుండి చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వరకు సిపిఐ ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఉగ్రవాదుల కాల్పులలో మృతి చెందిన టూరిస్టుల కుటుంబ సభ్యులకు కోటి రూపాయలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని, సరిహద్దు భద్రతను పటిష్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వ రక్షణ కల్పించడంలో చేసిన వైఫల్యాన్ని ఖండిస్తూ నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ▶మిగతా 2లో..

ప్రతి నియోజకవర్గంలో ఇసుక స్టాక్ పాయింట్లు

స్టాక్ పాయింట్ల నిర్వహణపై అధికారులకు కలెక్టర్ దిశా, నిర్దేశం

విశాలాంధ్ర -ఏలూరు: జిల్లా అవసరాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గ పరిధిలో ఇసుక స్టాక్ పాయింట్లు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో నిర్మాణ పనులకు అనుకూలత,రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇసుక స్టాక్ పాయింట్లు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు నాలుగు ఎకరాల స్థలాన్ని ఇసుక స్టాక్ పాయింట్ కోసం ఎంపిక చేయవల్సి ఉంటుందన్నారు. ఏలూరు జిల్లాకు తూర్పు గోదావరి జిల్లాలోని తాడిపూడి రీచ్‌ను కేటాయించినందున అక్కడ నుండి నియోజకవర్గ ఇసుక స్టాక్ పాయింట్లకు వాహనాలను కేటాయించేందుకు ఏర్పాట్లు చేయాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. ఇసుక డిమాండ్,రుతుపవనాలు సమీపిస్తున్న కారణంగా ఇసుక కొరత నివారించేందుకు చేబ్రోలు స్టాక్ యార్డ్ ను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తూర్పుగోదావరి జిల్లాను చేబ్రోలు స్టాక్ యార్డ్‌లో నిల్వ చేయడానికి ఇసుక కొనుగోలు చేసేందుకు స్టాక్ పాయింట్‌కు ఇసుక సరఫరా చేసేందుకు 20 నుండి 30 జీపిఎస్ అనుసంధానం కలిగిన వాహనాలను కేటాయించాలని, ఈ విషయంపై తక్షణమే సంబంధిత యజ మానులతో సమావేశం నిర్వహించి ఎంపిక చేసిన జాబితాను గనులశాఖ డిడికి అందజేయాలన్నారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు స్టాక్ పాయింట్‌కు తహశీల్దారు కస్టోడియన్ గా వ్యవహరిస్తారన్నారు. గూటాలలోని రెండు డీసిల్టింగ్ పాయింట్లను జంగారెడ్డిగూడెం ఆర్డిఓ, చేబ్రోలు స్టాక్ పాయింట్ ను ఏలూరు ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు. కైకలూరు, నూజివీడు నియోజకవర్గాలకు సంబంధించి స్టాక్ పాయింట్లకు ఇసుక సరఫరాకు సమీప కృష్ణాజిల్లా పరిధిలోని ▶మిగతా 2లో..

ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు పాత బకాయిలు తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గురువారం తాడేపల్లిగూడెం మండలం ఉప్పరగూడెం, దండగర్ర, బంగారు గూడెం, వీరంపాలెం, పట్టింపాలెం, నీలాద్రిపురం, కడియద్ద పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీలాద్రిపురం గ్రామంలో మూడు నెలల నుండి పనిచేస్తున్నా డబ్బులు బ్యాంకు ఖాతాలో పడడం లేదని ఉపాధి కూలీలు ఆయనకి చెప్పారు. ఈ విషయంపై ఉపాధి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడిగితే బ్యాంకుకు వెళ్లి చూసుకోండి అంటున్నారు తప్ప సరైన సమాధానం చెప్పడం లేదని వారు ఆయనకు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. చాలా గ్రామాల్లో ఉపాధి కూలీలు తెల్లవారుజామున 5:30 గంటలకు పని ప్రదేశం చేరుకొని ఎండలో పనిచేస్తున్నారని, కొలతల్లో పొడవు వెడల్పు ఎక్కువ ఇవ్వడం వల్ల మహిళలు, వృద్ధులు మట్టి గట్టిగా ఉండడం పని చేయలేని పరిస్థితి ఉంటుందని ఆయన అన్నారు. గ్రామానికి 5 కిలోమీటర్లు దూరంలో వెళ్లి పనిచేస్తున్నారని, ఆ ప్రదేశంలో చట్టంలో పొందుపరిచిన విధంగా మంచినీళ్లు , మజ్జిగ , టెంట్ హౌస్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖచిత్రం ఫోటో తీయడం వల్ల పనిచేసే ప్రాంతంలో ఒకటికి రెండుసార్లు ఫోటోలు తీయడం వల్ల చాలామంది ఉపాధి కూలీలకు ఇబ్బందికరంగా మారిందని ఈ విధానాన్ని ప్రభుత్వం తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం తాడేపల్లిగూడెం నియోజకవర్గం నాయకులు దిదే నాగేశ్వరరావు, డి. వెంకట్ రాజు, డి.దొరబాబు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా పేదల లబ్ధికోసం ఎన్ టి ఆర్ నగర్‌లో ఇళ్ల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన తయారయ్యాయి. గత ప్రభుత్వంలో కోట్ల రూపాయలు వెచ్చించి రైతుల వద్ద భూములను సేకరించి వాటిని చదును చేసి ఇళ్లు లేని పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలు కేటాయించి ఇళ్ళ నిర్మాణాలు చేపట్టే విధంగా లోన్ల రూపంలో ఆర్థిక సహాయం అందించిన సంగతి అందరికీ తెలిసిందే. ప్రభుత్వం మారి నెలలు గడుస్తున్నా నేటికీ పూర్తి స్థాయిలో ఇళ్ళ నిర్మాణాలు చేపట్టలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఆర్థిక చేయూత అందించేలా ▶మిగతా 2లో..

దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర – గణపవరం: ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి మేలు చేయడంలో భాగంగా దివ్యాంగులకు అండగా నిలిచి వారిని కూడా సభ్య సమాజంలో అందరిలాగే వారి జీవన స్థితి మెరుగుపరిచి వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం గణపవరం మండలం పిప్పర గ్రామంలో దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. పిప్పర గ్రామంలోని మండల ప్రజా పరిషత్ స్కూలులో నిర్మించిన ప్రహరీ గోడను స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో భవిత కేంద్రం-స్కూలులో వివిధ వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా వారి సహకారంతో అందజేస్తున్న ట్రై సైకిల్ మొదలగు ప్రత్యేక అవసరమైన ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వై కె వి అప్పారావు, ఎంపీడీవో ఆర్ బేబీ శ్రీలక్ష్మి, ఎంఈఓ-2 గొర్రెల బాలయ్య, టిడిపి మండల అధ్యక్షులు,రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి రామకృష్ణంరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాలనాదక్షుడు

విశాలాంధ్ర – కొయ్యలగూడెం : లోకేష్ సమర్థవంతమైన పాలనతో విద్య, ఐటీ రంగాల్లో సమూల మార్పులు జరుగుతున్నాయని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర విద్య (మానవ వనరుల అభివృద్ధి), సమాచార సాంకేతిక శాఖ (ఐటీ), ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రిగా లోకేష్ సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని మేఘలాదేవి అన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో ఈ శాఖల్లో ఒక్క పని కూడా సమర్థవంతంగా జరగలేదని విమర్శించారు. నారా లోకేష్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, కార్యదీక్షతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు ప్రారంభమయ్యాయని తెలిపారు. టీసీఎస్ వంటి ప్రముఖ ఐటీ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెడుతున్నాయంటే, అది మంత్రి లోకేష్ చొరవ వల్లే సాధ్యమైందని ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొత్త రమ, సావిత్రి, పద్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-కాళ్ళ : మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల వార్షిక వేడుకలు గ్రామస్తులు, ఎస్ ఎం సి.సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో విద్యాశాఖ అధికారి ఎ. రవీంద్ర పాల్గొని ప్రభుత్వ బడిలో ఉండే చిన్నారుల సామర్థ్యాలను కొనియాడారు. విద్యా ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మకు వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి తరగతుల్లో మెరిట్, అటెండెన్స్‌లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు మెడల్స్, బహుమతులు అందజేశారు. అనంతరం ఆయా, ధనలక్ష్మి, ఎండిఎం నిర్వహకురాలు, కే కరుణమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ అశోక్ బాబు, ప్రధానోపాధ్యాయులు అద్దాల వెంకట సుబ్బరాజు, బిఆర్ ఎం కె.స్వామి,ఎన్ విజయలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

ఆత్మనిర్భర్ భారత్ దిశగా వేగంగా అడుగులు

మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

విశాలాంధ్ర -భీమవరం: దేశంలో ప్రస్తుతం 230 మిలియన్ టన్నులు ఉన్న ఉక్కు ఉత్పత్తిని 2030 నాటికి 300 మిలియన్ టన్నులకు పెంచే లక్ష్యంగా ఉక్కు రంగంలో ఆత్మనిర్భర్ భారత్ కు వేగంగా అడుగులు పడుతున్నాయని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఉక్కు మంత్రిత్వ శాఖ, ఫిక్కీ సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఇండియా స్టీల్ ఆరో ఎడిషన్‌ను ముంబైలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ ప్రారంభించిన అనంతరం జిందాల్, జే ఎస్ డబ్ల్యు, చిన్న పరిశ్రమలు, మైక్రో స్టార్ట్ అప్ కంపెనీలు తదితర స్టాల్స్‌ను కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తోపాటు అధికారులు సందర్శించారు. దేశ, విదేశాల నుండి పెద్ద సంఖ్యలో ఉక్కు రంగానికి చెందిన ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. భారత ఉక్కు రంగ అభివృద్ధికి నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలిచే ఇండియా స్టీల్ 2025 ఆరో ఎడిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఉక్కు రంగం కీలకమైందని, ఇది 2% జిడిపి వాటాతో దేశ నిర్మాణ ప్రగతికి భద్రమైన పునాది అన్నారు. రాష్ట్రాల మధ్య ఉక్కు రంగంలో సంయుక్త చర్యలు అవసరమని ఇది చాలా కీలకమని తెలిపారు.

ఈ సమావేశంలో వరల్డ్ స్టీల్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ ఎడ్విన్ బాసన్, ఛత్తీస్‌గఢ్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి లక్ష్మణ్ లాల్ దేవాంగన్, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ అమరేంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఫెయిల్ అయ్యామని కుంగిపోవద్దు

విశాలాంధ్ర-ఏలూరు: ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేకపోయిన విద్యార్థులు ఎంతమాత్రం అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి ఉద్బోధించారు. పబ్లిక్ పరీక్షల్లో చిన్నచిన్న పొరబాట్ల వల్ల మార్కులు తగ్గి ఫెయిల్ అయి వుండొచ్చన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు తెలివితేటలు లేనివారు మాత్రం కాదని స్పష్టం చేశారు. ఈ సమయంలో నిరాశచెందకుండా సాధనచేసి ఉత్తీర్ణులు కావాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మెరుగైన విద్యాబోధనను అందించేందుకు జిల్లాయంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఎటువంటి ప్రతికూల ఆలోచనలతో ప్రాణాలమీదకు తెచ్చుకోకుండా, నిరాశ, ఆందోళన, వత్తిడిచెందకుండా నిర్విరామంగా కృషిచేస్తే విజయం తథ్యమని చెప్పారు. మే 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే సప్లిమెంటరీ పరీక్షలకు ఆత్మ విశ్వాసంతో హాజరై ఉత్తీర్ణత సాధించవచ్చన్నారు.

నివాళి (1వ పేజీ తరువాయి)

సిపిఐ సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వర రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు, పట్టణ సిపిఐ కార్యదర్శి చాట్ల పుల్లారావు, ఏఐటీయుసి నాయకులు అక్కినేని ఆంజనేయ ప్రసాద్, వాకా రాంబాబు, మాదిరెడ్డి శ్రీనివాసరావు, కోరిపల్లి కృష్ణ, వీ సిహెచ్ వెంకటేశ్వరరావు, ముఖర్జీ, రైతు నాయకులు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అక్కడే (1వ పేజీ తరువాయి)

50 వేల నుండి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎన్ టీ ఆర్ నగర్ లో మౌలిక వసతులు నేటికీ లేకపోవడం వల్లే లబ్దిదారులు ఆసక్తి చూపడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. దీనికి ఊతం ఇస్తూ ముగ్గుళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఇళ్ళ స్థలాలకు చేరుకోవడానికి ర్యాంపు కూడా సరిగా లేదని లబ్దిదారులు విమర్శిస్తున్నారు. అధికారులు, నాయకులు స్పందించి లబ్దిదారులకు అవసరమైన వసతులను కల్పిస్తూ పేదల ఇళ్ళ నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పాయింట్లు (1వ పేజీ తరువాయి)

ఇసుక రీచ్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, గనుల శాఖ డిడి రవికుమార్, ఆర్టిఓ కృష్ణారావు, కాలుష్యనియంత్రణ మండలి అధికారులతోపాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణరాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఎంవి రమణ, డిపివో కె. అనురాధ, జంగారెడ్డిగూడెం ఆర్డివో మదానీ,తదితరులు పాల్గొన్నారు.

రవాణా (1వ పేజీ తరువాయి)

ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో తిరిగే ట్రాక్టర్లు ఏ విధమైన రికార్డులు లేకుండా డ్రైవర్‌కు లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లు తిరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇసుక అక్రమ రవాణా జరిగితే అధికారులు స్పందించి చర్యలు తీసుకునే వారని, ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని ప్రజలు చెప్పున్నారు.

ఇలా కొనసాగితే తీరంలో పెను ప్రమాదం ఉందని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సముద్ర తీరంలో ఉన్న పట్టా భూములను పరిశీలించి ఇసుక అక్రమ రవాణా జరక్కుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించకపోతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ జంగారెడ్డిగూడెం యూనిట్ అధ్యక్షులుగా స్వామి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జంగారెడ్డిగూడెం యూనిట్ అధ్యక్షులుగా కాకరపర్తి స్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె.యోహాన్, పరిశీలకులు సిహెచ్ గోపాలకృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జంగారెడ్డిగూడెం యూనిట్ ఎన్నికలు జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యోహాన్, పరిశీలకులుగా పశ్చిమగోదావరి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సిహెచ్ గోపాలకృష్ణ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో జంగారెడ్డిగూడెం సమితి అధ్యక్షుడిగా కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న కాకరపర్తి స్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆయన తెలిపారు. ఉపాధ్యక్షులుగా కె.మంగతాయారు,ప్రధాన కార్యదర్శిగా వి. ప్రసాద్,జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కే. శ్రీనివాసరావు, నరసింహారావుతో పాటు ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షులుగా స్వామి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో పలువురు ఉన్నత ఉద్యోగులు, ఆయనను అభినందించారు.

వీవోఏల నిరసన దీక్ష

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా వెలుగులో పనిచేస్తున్న 11మంది వివోఏలను అక్రమంగా తొలగించారంటూ వీరు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల ముందు నిరసన దీక్షకు దిగారు. వెలుగు వివోఏ ఉద్యోగుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్షకు సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆర్వీఎస్. నారాయణ,ఎస్. సూర్యకుమార్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగి వెలుగు అధికారులు వీరిని తొలగించారని ఇది అన్యాయమైన చర్య అన్నారు. తొలగించిన వారంతా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే అనుకూలంగా తీర్పు ఇచ్చినా వెలుగు అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. అనేక మండలాల్లో రాజకీయ నాయకుల పైరవీల వల్ల తొలగించిన వారందరినీ విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు నాయకులు కోరారు నిరసన కార్యక్రమానికి ఎస్.మేరీ,ఎల్. భూలక్ష్మి నాయకత్వం వహించారు.

పది ఫలితాలలో సాయి రాకేష్ స్కూల్ విద్యార్థినికి మండల ప్రథమ స్థానం

విశాలాంధ్ర – కొయ్యలగూడెం :సాయి రాకేష్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పదవ తరగతి విద్యను అభ్యసించిన పసుపులేటి స్నేహ వర్షిని 600 మార్కులకు 594 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని సాయి రాకేష్ విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎస్ ఆర్ ఆర్ నరసింహరాజు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై.అశోక్ కుమార్ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి తమ పాఠశాలలో విద్యను అభ్యసించి, పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్నేహ వర్షిని అత్యధిక ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం అన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కొయ్యలగూడెం మండలానికి మొదటి స్థానంలో ర్యాంకు సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థినికి జ్ఞాపిక ను , నగదు ను అందజేశారు. తమ కుమార్తెకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను, విద్యాసంస్థల యాజమాన్యాన్ని విద్యార్థిని తండ్రి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.అశోక్ కుమార్, జివి లక్ష్మి, శ్రీనివాస్, మహాలక్ష్మి, లోకేశ్వరి, హారతి, రాంబాబు, రమేష్, వరప్రసాద్ పాల్గొన్నారు.

మేడే వాడవాడలా నిర్వహించాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు

విశాలాంధ్ర-చింతలపూడి: మేడే దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు పిలుపునిచ్చారు.

గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పట్టణ ముఠా సంఘాల కార్మిక సంఘ సమావేశం మొగిల్ల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు 8 గంటల పని దినాన్ని సాధించుకున్న రోజు మేడే అన్నారు. మేడే సందర్భంగా చింతలపూడి మండలంలో ఉన్న ముఠా వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్, మధ్యాహ్న భోజనం పథకం స్కూలు ఆయాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల కోసం పోరాడే ఏఐటియుసి పతాకాలను ఎగరవేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప కార్యదర్శి తొర్లపాటి బాబు, ఏఐటియుసి నాయకులు ఎం. వెంకటేశ్వరరావు, కె. అప్పారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో తరగతి గదులు

విశాలాంధ్ర-టి నరసాపురం: దాతల సహకారంతో అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టినట్లు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మినారాయణ తెలిపారు. తిరుమలదేవి పేట యు పి స్కూల్ లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి గురువారం భూమి పూజ చేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల దేవిపేట గ్రామంలోని యుపి స్కూల్ ను అప్ గ్రేడ్ చేసి హైస్కూల్ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతులు రావడంతో విద్యార్థులకు సరిపడా గదులు లేని కారణంగా, తరగతి గదుల నిర్మాణానికి గ్రామస్తులు, కూటమి నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట సత్య నారాయణ, పండు వీరాస్వామినాయుడు, పివివిఎస్ రామలింగేశ్వరరావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

26న కథా కుసుమాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర - నరసాపురం: పశ్చిమ గోదావరి జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో కథల సంకలనం.. "కథా కుసుమాలు" ఆవిష్కరణ "కార్యక్రమాన్ని ఈ నెల 26 న నరసాపురం అల్లూరి సత్యనారాయణరాజు సాంస్కృతిక కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ సమాఖ్య అధ్యక్షుడు పాలకోడేటి సత్యనారాయణ, డాక్టర్ ఎం. సుగుణరావు, బాబుశ్రీ, రెడ్డప్పదవేజి, మట్టా సుధీర్ మోహన్ తెలిపారు. సాహితీ మిత్రులు అందరూ హాజరు కావాలని కోరారు.

సాత్విక్‌కు ప్రోత్సాహక బహుమతి

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం గొల్లల కోడేరు ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 36 మంది విద్యార్థులు హాజరై 26 మంది ఉత్తీర్ణత సాధించి ఉత్తీర్ణత శాతం 72 గా నమోదైంది. ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థికి రాజమండ్రిలో స్థిరపడిన అదే గ్రామానికి చెందిన భాస్కరం అనే వ్యక్తి గతంలో ఐదువేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించగా ఇచ్చిన మాట ప్రకారం పదవ తరగతి పరీక్షలలో గొల్లలకోడేరు ఉన్నత పాఠశాల నుండి 577 అత్యధిక మార్కులు సాధించిన కడలి సాత్విక్ వేణు స్కూలు ప్రథమ స్థానం నిలవడంతో గురువారం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ రాజు సమక్షంలో 5000 రూపాయల ప్రోత్సాహక బహుమతి అందించి విద్యార్థిని అభినందించారు. భాస్కరం ను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది అభినందించారు

ఖచ్చితమైన హద్దులతో రీసర్వే ఉండాలి

రీ సర్వే బృందాలకు తహసీల్దారు నాగార్జున ఆదేశం

విశాలాంధ్ర- ఉండి : రీ సర్వే ఖచ్చితమైన హద్దులతో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని స్థానిక తహసీల్దార్ కావడి నాగార్జున రీ సర్వే టీములను ఆదేశించారు. మండల పరిధిలోని మహదేవపట్నం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని, రైతు సేవ కేంద్రాన్ని గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. రీ సర్వే బృందాలకు రైతు సేవ కేంద్ర సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నాగా ర్జున మాట్లాడుతూ సర్వేలో ఎటువంటి అపోహలకు తావు లేకుండా ఖచ్చితమైన భూ సరిహద్దులు నిర్ణయించి రైతులకు మేలు చేసేలా చూడాలన్నారు.

సర్వే చేసేటప్పుడు సరిహద్దు రైతులను సైతం పిలిపించుకోవాలన్నారు. రైతుల మధ్య భూ తగాదాలు లేకుండా చూడాలన్నారు. సింగిల్ ఎల్.పి.ఎం నెంబర్లు విడదీయా లనుకుంటే రైతులతో సమాలోచన చేసి డాక్యుమెంట్లు ఆధారంగా విడదీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేవు కార్తీక్, గ్రామ రెవెన్యూ అధికారి చిన్నారావు, కలిసిపూడి రెవెన్యూ అధికారి దాసు, వివిధ గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

తీవ్రవాదాన్ని తుదముట్టించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: జమ్మూ కాశ్మీరులో ఉగ్రవాదులు అమాయక ప్రజలపై కాల్పులు జరిపి చంపటాన్ని హేయమైన చర్యగా లింగపాలెం మండలంలోని కూటమి నాయకులు పేర్కొన్నారు. ధర్మాజీగూడెంలో జరిగిన సమావేశంలో ఈ ఘోర దాడిని నాయకులు తీవ్రంగా ఖండించారు. మృతిచెందిన వారికి నివాళులు అర్పించారు. ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించాలని వీరు కోరారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి మృతులకు శాంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యే శ్వర వరప్రసాద్, పాతూరు స్వామి, మోరంపూడి ప్రసాద్, చెరువుగట్టు. రామ్మోహనరావు, నాగబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -భీమవరం: పురపాలక సంఘ పరిధిలోని ఆరు హైస్కూళ్లలో పదో తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రరెడ్డి అభినందించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. ఈ ప్రగతిని ఉన్నత విద్యపై సాగించి జీవితాల్లో అత్యున్నత స్థాయిలో స్థిర పడాలని కమిషనర్ అన్నారు.

నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో మధ్య తరగతి పేద విద్యార్థులు ఎక్కువగా ఉన్నప్పటికీ 583 మార్కులు సాధించడం గొప్ప విశేషమని అన్నారు. అనంతరం ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన 12 మంది విద్యార్థులను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ఆయా హైస్కూల్ హెచ్ఎంలు కే.వెంకటరావు, పి.బి శ్రీనివాస్, సత్యనారాయణ, వారణాసి రాధాకృష్ణ, విశ్వనాథ రాజు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

టెర్రరిస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలి

న్యాయవాదుల డిమాండ్

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్: పహల్గాంలో టూరిస్టులను అతి దారుణంగా హత్య చేసిన టెర్రరిస్టులను వెంటనే శిక్షించాలని జంగారెడ్డిగూడెం బార్ అధ్యక్షులు జి ఎస్ ఆర్ మూర్తి డిమాండ్ చేశారు. మూర్తి అధ్యక్షతన కోర్టు ఆవరణ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి మసీదు సెంటర్ వరకు టెర్రరిస్ట్ ముద్దాయిలను వెంటనే శిక్షించి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. మతవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో నినాదాలు చేశారు.

ఈ ర్యాలీలో జి ఎస్ ఆర్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ మోదేపల్లి నాగులు , సీనియర్ న్యాయవాదులు పొన్నా లక్ష్మణరావు , పి.వి. కృష్ణారెడ్డి, ఎన్ వి బి ఎల్ ఆచారి , సొబ్బన ఆనంద్, జువ్వల బాబూజీ రావు, బందారు లతాకుమారి, వింజమూరి కిరణ్ కిషోర్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

పుస్తకాలతోనే విజ్ఞానం

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -భీమవరం: విజ్ఞానాన్ని పంచడంలో పుస్తకాలు ప్రథమ భూమికను పోషిస్తాయని, పుస్తకాలను అందజేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

జాయింట్ కలెక్టర్ ఛాంబర్లో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మానవత సేవా సంస్థ కోశాధికారి గ్రంధి కుమార వెంకటేశ్వర వరప్రసాద్, మిర్చిపాటి గున్నేశ్వరరావులు కాంపిటేటివ్ ఎగ్జామ్ లకు ప్రిపేర్ అయ్యే వారికి చదువుకునేందుకు ఉపయోగపడే, డిఎస్సి, ఆర్ ఆర్ బి, గ్రూప్స్ సంబంధించిన మొదలగు పుస్తకాలను జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి అందజేశారు. ఈ పుస్తకములను జాయింట్ కలెక్టర్ తన ఛాంబర్లో ఆవిష్కరించి భీమవరం శాఖ గ్రంథాలయం లైబ్రేరియన్ ఎస్.వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జ్ఞానాన్ని పంచే పుస్తకాలను అందజేయడం ద్వారా సమాజానికి తోడ్పాటు నందించాలన్నారు. ఈ సందర్భంగా పుస్తకాల దాతలు మానవతా సేవా సంస్థ కోశాధికారి గ్రంధి కుమార్ వెంకటేశ్వర వరప్రసాద్, మిర్చిపాటి గుణేశ్వరరావులను జాయింట్ కలెక్టర్ అభినందించారు. కార్యక్ర మంలో లైబ్రేరియన్ఎస్.వెంకటేశ్వరరావు, సంఘసేవకులు అల్లు శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్లో తనిఖీలు

విశాలాంధ్ర -భీమవరం: పట్టణంలోని అదుర్స్ రెస్టారెంట్లో జిల్లా ఆహార భద్రత అధికారి ఎ.ఎస్.రెడ్డి ఆహారం, ఆహార పదార్థాల రా మెటీరియల్ క్షుణంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టామని కోడి మాంసం నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా వినియోగించడం గమ నించి పరీక్షల నిమిత్తం స్టేట్ ఫుడ్ లాబరేటరీ కి పంపించామన్నారు. రెస్టారెంట్లులో వినియోగించే నూనెను పలుసార్లు మరిగించిన వినియోగించిన నిరుపయోగంగా అవుతుందని టిపిసి మీటర్ ద్వారా నిర్ధారించి హోటల్ యజమానులను హెచ్చరించినట్టు తెలిపారు. ఆ నూనెను ఒక క్యాన్లో నిల్వ ఉంచి ఆ నూనెను ఏజెన్సీ వారికి అప్ప చెప్పవలసిందిగా సూచించారు. ఆహార భద్రత నియమాలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారి లైసెన్స్ ను రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఆర్‌కెఆర్ గూడెంలో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురం పంచాయతీలోని రుద్రకోట రాజుగూడెం గ్రామంలోని ఆర్ కె ఆర్ ఐడియల్స్ తరుపున గురువారం చలివేంద్రం ప్రారంభించి ప్రయాణికులకు మజ్జిగ, మంచినీళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఐడియల్స్ సభ్యులు మాట్లాడుతూ 10 వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు, ఇంటర్మీడియట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 18 వేల రూపాయలు నగదును అందజేసినట్లు వారు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె ఆర్ ఐడియల్స్ సభ్యులు భూపతి రామారావు, ఓగిరాల రాంబాబు, గుండె మహరాజ్ , ఉప సర్పంచ్ నేతల వెంకటేశ్వరావు ,ఎంపీటీసీ అర్జా బాలయ్య విద్యా కమిటీ చైర్మన్ పోటునూరి దావీదు,గ్రామ పెద్దలు అర్జా సాగర్, మారుమూడి రాంబాబు,పోడేటి పుల్లయ్య, గంటా బాలకృష్ణ,కాకిరాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం

విశాలాంధ్ర-టి నరసాపురం: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడ తాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు తెలిపారు. వెలగపాడు పంచాయతీలోని వీర భద్రం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన

చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి వుండాలని ఆయన తెలిపారు. వేసవి దృష్ట్యా మండలంలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జలపాలు, పంచాయతీ కార్యదర్శి చిన్ని రాధాకృష్ణ, శీలం సాయి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా

విశాలాంధ్ర -భీమవరం: ముస్లిం మైనారిటీలను అణచివేసే దిశగా వెలున్న వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ ఎం డి.మున్వర్ డిమాండ్ చేశారు. ఏప్రియల్ 20వ తేదీ నుండి 27 వరకు వక్ఫ్ సవరణ చట్టం కు వ్యతిరేకంగా వెల్ఫేర్ పార్టీ అధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనల్లో భాగంగా గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని

తహశీల్దార్ కార్యాలయ వర్గాలకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ చట్టం 2025ను నిరసిస్తూ ముస్లింలకు మద్దతుగా ప్రజా సంఘాలు, సెక్యులర్ వాదులు, దేశ ప్రజలు తమ గళం విప్పుతున్నారని గుర్తు చేశారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వక్ఫ్ చట్టం తేవడాన్ని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇది నల్ల చట్టం అని ముస్లింల ఆస్తులు కబళించే ఉద్దేశంతో వక్ఫ్ చట్టం తెచ్చారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్,మక్బూల్, సాదిక్, షఫియుద్దీన్, అంజాద్ ఖాన్, మున్నా, క్రాంతి, చిన్నారెడ్డి , శ్రీనివాస్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

విశాలాంధ్ర -పెంటపాడు : ఎస్.ఎస్.సి ఫలితాలలో పెంటపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 73%, ప్రైవేటు పాఠశాలలు 93% వెరశి మొత్తం 83% ఫలితాలు సాధించాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అధిక శాతం దర్శిపర్రు జిల్లా పరిషత్ హైస్కూల్ 95% ఉత్తీర్ణత సాధించగా, అత్యధిక మార్కులు జడ్పీహెచ్ స్కూల్ అలంపురం విద్యార్థిని ఏ.ఝాన్సీ 587/600 సాధించడంతోపాటు,

500/ 600 మార్కులు దాటిన మొత్తం విద్యార్థులు 36 మంది ప్రభుత్వ పాఠశాల నుండి సాధించారు. ప్రైవేటు పాఠశాలల్లో ఉత్తీర్ణత గత ఏడాది కంటే 1% తక్కువగా ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని 592/600 మార్కులు పి.కార్తీక లక్ష్మీ సాధించారని, వారిని ఎంపీపీ దాసరి హైమావతి, ఎంఈవో సిహెచ్ బాలాజీ అభినందించారు. మండలంలో ఏ. ఝాన్సీ 587/600 జడ్పీహెచ్ స్కూల్ అలంపురం మొదటి ర్యాంకు,ఎం.హేమ 582/ 600 జడ్పీహెచ్ స్కూల్ అలంపురం రెండవ ర్యాంకు, కె.చిరు వెంకట్రాజు 578/600 జడ్పీహెచ్ స్కూల్ మీనవల్లూరు, ఎస్. తేజశ్రీ 578/600 జడ్పిహెచ్ స్కూల్ దర్శిపర్రు సాధించారు.

ప్రజలకు న్యాయ వ్యవస్థపై విశ్వాసం కలిగించాలి

విశాలాంధ్ర - నరసాపురం: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన సదస్సుల ద్వారా సామాన్య ప్రజలకు న్యాయ వ్యవస్థ పై విశ్వాసం కలిగేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నరసాపురం పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్పర్సన్ ఎ.వాసంతి సూచించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గురువారం కోర్టుహాల్ లో ప్యానెల్ లాయర్స్ , నామినేటెడ్ మెంబర్స్, పారా లీగల్ వాలంటీర్లతో పరిచయ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పేద కుటుంబాలకు మెరుగైన న్యాయం అందేటట్లు ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. ఉన్నత

న్యాయ సేవా సంస్థల ఉత్తర్వుల ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. మే నెల 10వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా అందరూ గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.

పదిలో మెరుగైన ఫలితాలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివి మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థులు అభినందనీయులని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన 10 మంది విద్యార్థిని, విద్యార్థులను మెమెంటో లతో సత్కరించారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి భవిష్యత్ లక్ష్యాలకు సంబంధించి మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో చదివితేనే మెరుగైన ఫలితాలను సాధిస్తాం అనేది నిజం కాదని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిరూపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి విద్య ద్వారా మాత్రమే సాధ్యమని, చక్కటి ప్రణాళికతో, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, మంచి స్థాయికి చేరుకోవాలని, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వంగా నిలవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ విద్యాసంవత్సరంలో 500కు పైగా మార్కులు సాధించిన 1,485 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ.నారాయణ, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

దళితులకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించండి

విశాలాంధ్ర - ఏలూరు : జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి దళితుల అభివృద్ధికి కృషి చేయాలని ఏపీ మాదిగ సంక్షేమ సహకార లిమిటెడ్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కాశి కృష్ణ కోరారు. ఏలూరులో శ్రీదేవి పర్యటన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎస్సీల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు రద్దు చేసిన

సంక్షేమ పథకాలు తిరిగి అమలు చేయాలని కృష్ణ కోరారు. మాదిగ కార్పొరేషన్ నిధులు పెంపుదల చేయాలని చెప్పారు. దీనిపై సానుకూలంగా స్పందించిన శ్రీదేవి ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి తీసుకువెళ్లి ఎస్సీ కార్పొరేషన్ నిధులు పెంపుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు బయ్యారపు రాజేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తనగల శేఖర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి మురళి, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

వీరవల్లి శ్రీను S/o. సత్యనారాయణ, డోర్‌నెం. 1-84,వీరవల్లిపాలెం, రాయకుదురు(పో), వీరవాసరం మండలం, పిన్: 534247 ప.గో॥జిల్లా., నాయొక్క ఒరిజినల్ దస్తావేజునెం.3128/2017 వ జిరాక్స్ తీయు నిమిత్తం ది.20.04.2025 సం॥ం తేదిన ఉదయం 10 గం॥లకు ఒక కవరులో పెట్టుకుని వీరవల్లిపాలెం మా ఇంటి వద్ద నుండి వీరవాసరం తూర్పుచెరువు సెంటర్ కు వెళ్తుండగా మార్గమధ్యంలో సదరు నా యొక్క ఒరిజినల్ దస్తావేజు పెట్టిన కవరు జారిపడి పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందచేయగలరు.

Cell: 9618054939

ఉగ్రవాదాన్ని ఖండించండి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: భారతదేశంలో మతోన్మాద ఉగ్రవాదాన్ని ముక్తకంఠంతో ఖండించాలని సీపీఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు పిలుపునిచ్చారు. జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లాలో

జరిగిన ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సిపిఐ జంగారెడ్డిగూడెం మండల సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య అన్నారు.ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపునిచ్చారు.ఉగ్రవాదులు అమాయకులైనటువంటి ప్రజలపై తుపాకీ తూటాలతో దాడి చేయడం నీతిమాలిన చర్య అని విరుచుకుపడ్డారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని,ఇలాంటి ఉగ్ర మూకలను తుద ముట్టించాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. అనంతరం మృతులకు ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు,సిపిఐ సీనియర్ నాయకులు సుంకర రాధాకృష్ణ (బాబు) తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిపై నిరసన

విశాలాంధ్ర -నూజివీడు : ఏప్రిల్ 22న కాశ్మీరులో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది సామాన్య ప్రజలు మరణించడం చాలా బాధాకరమని సిపిఐ నూజివీడు నియోజకవర్గ సమితి నేత నిమ్మగడ్డ

నరసింహా ఆవేదన వ్యక్తంచేశారు. కాశ్మీర్లో ఉగ్ర దాడికి నిరసనగా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో కొవ్వొత్తులతో గ్రామస్తులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి మృతులకు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ రెడ్ స్టార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-టి నరసాపురం: అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ డి ఎస్ బి శంకర రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్స

రంలో 75 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 75మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా,వారిలో 58 మంది 500 పైబడి మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. తమ పాఠశాలలో అతి తక్కువ మార్కులు 410 మార్కులు వచ్చాయని ఆయన తెలిపారు.

వృత్తి పట్ల అంకితభావం గల ఉపాధ్యాయిని సుధారాణి

విశాలాంధ్ర- ఉండి : వృత్తి పట్ల అంకితభావం గల టీచర్ సుధారాణి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉండి మండలం కలిసిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముదిండి సుధారాణి ఉద్యోగ విరమణ అభినందన సత్కార సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్

కేశబోయిన జానకి శ్రీనివాసు, ఎంపీటీసీ దంగేటి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులతో మమేకమైన గొప్ప ఉపాధ్యాయిని సుధారాణి అన్నారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీ హరినారాయణ రాజు మాట్లాడుతూ బోధన పట్ల అమిత ఆసక్తి కలిగిన ఉపాధ్యాయిని సుధారాణి అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు జ్యోతి, వినాయక రావు మాట్లాడుతూ సుధా రాణి ఆదర్శ ఉపాధ్యాయురాలని కొనియాడారు. డాక్టర్ గాదిరాజు రంగరాజు, ముదునూరి గోపాలరాజు, మాసబత్తుల రామకృష్ణారావు ముదునూరి శివరామరాజు, హైడ్, ఆనంద్, పార్వతి, కృష్ణంరాజు, సత్యనారా యణ, సుబ్బరాజు, ఆంజనేయులు, మధు, వామనమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏపీ టెన్త్ టాపర్లకు అభినందనలు

విశాలాంధ్ర – కాకినాడ : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో నూటికి నూరు శాతం మార్కులు సాధించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో కనివినిఎరుగని రీతిలో 600/600 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేసిన యాళ్ళ నేహాంజలికి గురువారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నేరుగా నేహాంజలి తండ్రి యాళ్ళ శ్రీనివాస రావుకి ఫోనుచేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతేగాకుండా ఎంపీ కార్యాలయ ప్రతినిధులు మేకా లక్ష్మ మూర్తి, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్‌లను పంపించి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత విజయం కైవశం చేసుకున్న నేహాంజలిని స్వయంగా శాలువా కప్పి సత్కారం చేసి జ్ఞాపిక, గిఫ్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్‌పి సతీష్ బాబు నేహాం జలి సాధించిన ఘనత తనకు గర్వంగా ఉందన్నారు. ఆమె ఉన్నత చదువుకు సంబంధించి ఎటువంటి సహాయం కావాలన్న తాను సిద్ధంగా ఉన్నానని భోరోసా ఇచ్చినట్లు నేహాంజలి తండ్రి శ్రీనివాసు తల్లి దండ్రులు ఆనందం వ్యక్తం చేసారు. అలాగే కాకినాడ రూరల్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తృతీయ స్థానం సాధించిన సీలి సుచిత్రను కాకినాడ క్యాంపు కార్యాలయంలో సన్మానించారు.

సీసీ కెమెరాలు పనితీరుపై సమీక్ష

విశాలాంధ్ర – దేవరపల్లి : దేవరపల్లి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు పనితీరుపై దేవరపల్లి సిఐ నాగేశ్వర నాయక్ దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం గోపాలపురం ఎస్ఐ కే సతీష్ కుమార్ లతో బుధవారంనాడు సమీక్ష నిర్వహించారు దేవరపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీ కెమెరాలు పనితీరును వివరించారు నేరాలు నియంత్రణలో శాంతిభద్రతలు పరిరక్షణలో ఈ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని సిఐ తెలిపారు. అత్యాధు నిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు. అధిక కెపాసిటీ తో ఉండటం వలన చిన్నపాటి వివరాలను కూడా స్పష్టంగా చూడవచ్చునని తెలిపారు. ప్రజలు వ్యాపారస్తుల సహకారంతో సుమారు 100 సిసి కెమెరాలు దేవరపల్లి డైమండ్ జంక్షన్ ఇతర ప్రాంతాలలో పెట్టడం జరిగిందని ఆయన వెల్లడించారు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిం చుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చునని సిఐ నాగేశ్వ నాయక్ తెలిపారు

జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడికి నిరసనలు

విశాలాంధ్ర– దేవరపల్లి: జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవా దుల దాడిని నిరసిస్తూ దేవర పల్లి బస్టాండ్ వద్ద గోపాల పురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఒకరిపై దాడి చేసే హక్కు ఎవరికీ లేదని ఆయన అన్నారు ముఖ్యంగా గత 10 సంవత్సరాల నుండి కాశ్మీర్లో శాంతియుతంగా ప్రజాజీవని కొనసాగు తుందని, ప్రస్తుతం ఉగ్రవాదులు ప్రభుత్వంపై కక్ష పెట్టుకుని అమాయక పర్యాటకులపై తెరావికింగా దాడి చేసి 28 మందిని హత్య చేయటం దారుణమైన అన్నారు. ఉగ్రవాద చర్యలను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండిం చాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులు పాటు శాంతియుత ర్యాలీలు కొవ్వొ త్తులతో ప్రదర్శన చేస్తామని సువర్ణ రాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్ర వాద చర్యలను పూర్తిస్థాయిలో అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు భవిష్య త్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించి, శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో దేవర పల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కట్టా గణేష్ జాజిమొగ్గల శ్రీనివాస్ సూరిశెట్టి బాలు నాయుడు దుర్గాప్రసాద్ కొడమంచిలి శ్రీను దాసరి శేషారావు ఆకుల వీర్రాజు నాని గుడిసె పోసి సిద్ధాతాతబ్బాయి పోతుల కనకరాజు అనిశెట్టి శ్రీను బల్ల రాము పీతల కుటుంబరావు వీర మహిళలు పాల్గొన్నారు.

విద్య సామాజిక బాధ్యత

విశాలాంధ్ర – దేవరపల్లి : విద్య అనేది సామాజిక బాధ్యత అని విద్య సమాజంలో మంచి గుర్తింపునిస్తుందని ప్రస్తుతం విద్య వ్యాపారంగా మారిందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పేర్కొ న్నారు. దేవరపల్లి మండలం ఎర్నగూడెం లో గురువారం బుల్లిన గంగరాజు జిల్లా పరి షత్ హై స్కూల్ ప్రాంగణంలో 37 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ చదువు ప్రాముఖ్యత ఎంతో ఉందని చదువు ఉంటేనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు విద్యను ఎవరు దొంగలించలేరని విద్య ఉన్నవాడే సమాజంలో ముందుకు దూసుకుపోతారని అన్నారు విద్యకు ర్యాంకులు మార్కులు కొలమానం కాదని ప్రస్తుతం ఆ విధానం కొన సాగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు

మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – ఆత్రేయపురం : మండల ప్రజా పరిషత్ కార్యాలయములో 24వ తేదీన జాతీ య పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భ ముగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి, , భారత రత్న బాబా సాహేబ్ డా బిఆర్ అంబే ద్కర్ చిత్రప టానికి పూల మాలలు వేశారు.ఈ కార్యక్రమములో పెన్మెత్స బంగార్రాజు, మండల ఉపాధ్యక్షులు, జెడ్‌పిటిసి సభ్యులు బోణం సాయి బాబా, ఎంపిటిసి సభ్యులు, మండల పరిషత్ పరిపాల నాధికారి రామ స్వరూప్, ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపిడిఓ చంద్రశేఖర్ పాల్గొ న్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినో త్సవం సందర్భంగా 1992లో 73వ రా జ్యాంగ సవరణ ద్వారా చేయబడిన పంచాయతీ రాజ్ చట్టం 1993 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చిందని దీని ప్రకారం పంచాయతీ లను బలోపేతం చేయడానికి 29 అధి కారాలు బదలాయించినట్టు తెలిపారు. అటు వంటి పంచాయతీ పాలనకు ప్రజలందరూ సహకరిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచి వాలయ, వెలుగు సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మకమైన విద్య

విశాలాంధ్ర – గోపాలపురం : ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మకమైన విద్య లభిస్తుందని, నేడు విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలే అందుకు నిదర్శనమని ఎంఈఓ జి శ్రీనివాస రావు పేర్కొన్నారు. మండల పరిధిలో 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు మూడు ప్రైవేటు ఉన్నత పాఠశాలలు ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో తమ సత్తా చాటారని ఆయన తెలిపారు. బుధవారం విడుద లైన పరీక్ష ఫలితాలు ఎలా ఉన్నాయి. మండ లంలోని రాజంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి తాతపూడి ఫ్రాన్సిస్ 600/580 సాధించి మండల పరిధిలో టాపర్‌గా నిలిచారు. ద్వితీయ స్థానంలో స్థానిక గోపాలపురం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని జి గీత సౌమ్య 579 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిందని ఆయన తెలిపారు. అదేవిధంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశ్రమ పాఠశాలకు చెందిన పైడి శాశ్వత గంగ 563 మార్కులు, వాడాల కుంట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి కొడ మంచిలి వెంకటేష్ 561 మార్కులు స్థానిక బిసి వెల్ఫేర్ బాలికల హైస్కూల్ కు చెందిన మరుకుర్తి లావణ్య 571 మార్కులు సాధించి స్కూల్ టా పర్గా నిలిచినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని కె. జ్యోత్స్న శ్రీ 585 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మండల టాపర్ గ ప్రతిభ కనబరి చిన టి ఫ్రాన్సిస్, అదే పాఠశాలకు చెందిన అనంతలక్ష్మి 570ను పాఠశాల ప్రధాన ఉపాధ్యా యినీ డి. విజయం అభినందించారు. ఆయా పాఠశాలల్లోని ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సిబ్బందిని, విద్యార్థులను ఆయన అభినందించారు.

నల్లబ్యాడ్జిలతో మౌన దీక్ష

విశాలాంధ్ర – దేవరపల్లి : కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు ఆధ్వర్యంలో దేవరపల్లిలో జనసేన పార్టీ కార్యాలయం వద్ద గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు కట్టా గణేష్ కంబాల సత్తిబాబు శ్రీనివాస్ పసుపులేటి శివనాగ ప్రసాద్ సూరిశెట్టి బాలు మాధవరపు వెంకటేశ్వర రావు పూలుమాటి నాని అడ బాల మణి కంఠ నాయుడు దుర్గాప్రసాద్ పోతుల కనకరాజు కాజా మొహిద్దిన్ పాపోలు ప్రదీప్ పసుపులేటి శివ నాగ ప్రసాద్ అనిశెట్టి మధు బాబు జనసైనికులు పాల్గొన్నారు

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు

విశాలాంధ్ర – కరప : కరప శాఖా గ్రంథాల యంలో వేసవి విజ్ఞాన శిబిరాలను ఈనెల 28 నుండి మే 11 వరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని లైబ్రేరియన్ ఫణీంద్ర కుమార్ పేర్కొ న్నారు. జిల్లా గ్రంథాలయ కర్యులు వారి ఆదేశాల మేరకు మంగళగిరి గ్రంథాలయ వారి ఆదేశాల మేరకు ఈ విజ్ఞాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నమ న్నారు. విద్యా ర్థులు గ్రంథాలయాలకు వచ్చే విధంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రోత్స హించాలన్నారు. ఈ శిబిరాలు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు జరుగుతాయన్నారు. చదవడం, కథలు చెప్ప డం, డ్రాయింగ్, పెయింటింగ్ వంటి కృత్యా లను నేర్పించనున్నట్టు పనింద్ర కుమార్ పేర్కొన్నారు.

పంచాయతీలతోనే గ్రామాల అభివృద్ధి -ఎంపీపీ శేషారావు

విశాలాంధ్ర – అల్లవరం : అల్ల వరం గ్రామ పంచా యతీల ద్వారా అభి వృద్ధి చెందుతాయని అల్లవరం మండ లం పరిషత్ అధ్య క్షుడు ఇళ్ళ శేషారావు అన్నారు. అల్లవరం మండల పరి షత్ కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ దినో త్సవం సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు సమస్యలు గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకొచ్చి నప్పుడు అధికారులు స్పందించి త్వరగా సమస్యలు పరిష్కార మార్గం పూర్తి చేయాలని అన్నారు. ఎంపీడీవో కృష్ణమోహన్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ దినోత్సవం గురించి ఎంపిటిసిలకు అధికారులకు వివరించారు. 1993 రాజ్యాంగం బద్ధం గా అమలు చేయడం జరుగు తుందని అన్నారు. ప్రజలకు ఏ సర్టిఫికెట్ కావాల్సిన గ్రామ పంచాయతీ ద్వారా ఇవ్వడం జరుగుతుంది. అధి కారులు ప్రజలకు ప్రభుత్వా నికి మధ్య వారిధిగా ఉండి తక్షణమే ప్రజల సమస్యలు పరిష్కారం చేసి గౌరవం పొందాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యు లు, సర్పంచులు, ఉపాధి హామీ పథకం అధి. కారులు, మండలం ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పది పరీక్షా ఫలితాలలో సిద్ధార్థ విజయభేరి

విశాలాంధ్ర – ఆలమూరు : 2025 మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని శ్రీ సిద్ధార్థ హైస్కూల్ నూరు శాతం ఉత్తీర్ణతతో విజయభేరి మోగించిందని స్కూల్ అధినేత కె ముల్లారావు గురువారం తెలిపారు. ఇందులో మండల ప్రథమ స్థానం ఎస్ కీర్తి భావన–590, ద్వితీయ స్థానం పి.పృధ్వినాథ్–588 మార్కులతో సాధించారు. అలాగే మండలంలో నాల్గవ స్థానంలో బి సుజిత –585, ఎస్‌ఎస్ సత్య శృతి– 585 మార్కులతో దక్కించు కున్నారు. అలాగే 550 పైగా మార్కులు సాధించిన వారు – 60 మంది, 500 పైగా మార్కులు సాధించిన వారు – 138 మంది విద్యార్థులు ఉన్నారని ఆయన తెలి పారు. దీంతో ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శ్రీ సిద్ధార్థ డైరెక్టర్ ముల్లారావు అభినందనలు తెలియ జేశారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను అభినందించి ఆయన సత్కరించారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే సత్యానందరావు పరామర్శ

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మారుతీ నగర్‌లో అగ్ని ప్రమాదానికి గురై ఇళ్లు కోల్పోయిన అడపా ప్రసాద్ , తిరపతిరావు కుటుంబ సభ్యులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. బాధితులకు నిత్యావసర సరుకులు, కూరగాయలను అందజేశారు. అన్ని విధాల అండగా ఉండి తగు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే సత్యానందరావు ఆదేశించారు.

ఫిషర్‌మెన్ సొసైటీ చైర్మన్‌గా కామేశ్వరరావు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని కాట్రావులపల్లిలో బుధవారం జరిగిన ఫిషర్మెన్ సొసైటీ ఎన్నికల్లో చైర్మన్‌గా కాకరపల్లి కామేశ్వరరావు ఎన్నుకోబడ్డారు. గ్రామంలో ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారు. గత 2019 ఎన్నికల్లో రెండు వర్గాల మధ్య ఘర్షణలు సైతం జరిగాయి. ఆ ఘర్షణలను దృష్టిలో పెట్టుకుని సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు మండలాల ఎస్ఐలతో బందోబస్తు నిర్వహించారు. ఈ సంఘంలో 303 ఓట్లు ఉండగా 296 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల అధికారులు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఈ ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారులు 9 మంది సభ్యులు గెలుపొందడంతో చైర్మన్‌గా కాకరపల్లి కామేశ్వరరావును ఎన్నుకున్నారు. ఈయన 2019లో గెలుపొంది ఇప్పటి వరకు చైర్మన్‌గా కొనసాగారు. దీంతో రెండోవ సారి చైర్మన్ పదవి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం సభ్యులు మరోసారి బాధ్యత పెట్టారన్నారు. గతంలో నేను చేసిన సేవను సభ్యులు గుర్తించారన్నారు. అందుకే మరోసారి చైర్మన్‌గా ఎన్నుకున్నారన్నారు. ఎన్నికైన సభ్యులను గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అభినందించి సన్మానించారు. కమిటీ వీరే: చైర్మన్‌గా కామేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా పల్లపాటి కామరాజు, సెక్రెటరీగా కానేటి కృష్ణను ఎన్నుకున్నారు. అలాగే మెంబర్లుగా కాటె గంగారావు, చీకట్ల వీరభద్రరావు, పులపకూర చంద్రరావు, మాదబోయిన మురళీకృష్ణ, రొయ్యి రాంబాబు, వల్లూరి సూరిబాబులను ఎన్నుకున్నారు.

ఉప్పలపాడులో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం ఉప్పలపాడులో గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి కాకినాడ వారిచే గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ అన్ని అవయవాలలోనూ కన్ను చాలా ముఖ్యమైనదని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు దంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. పరిసర గ్రామాల నుంచి సుమారు 100 మంది కంటి పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. పరీక్షలు చేసిన అనంతరం ఆపరేషన్ చేయించుకునేవారు ఆసుపత్రికి వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాయుడు జ్యోతి, వార్డ్ నెంబర్‌లో కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మందు గుండు తయారీ కేంద్రాలపై తనిఖీ

విశాలాంధ్ర - కరప : కరప మండలంలో మందు గుండు తయారీ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించినట్టు ఎస్సై సునీత పేర్కొన్నారు. తాసిల్దార్ నందిపాటి సత్యనారాయణ, బి పద్మావతి సహాయక కార్మిక అధికారి ఏడి ఎఫ్ఓ ఏసుబాబు అధికారులు వేలంగి, గొరిపూడి, నడకుదురు, తదితర ప్రాంతాలలో మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్న విక్రయదారులపై తనిఖీలు నిర్వహించారు. విక్రేతలకు తగిన సూచనలు సలహాలు అందించమని ఎస్సై సునీత పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ అవార్డుల్లో పినపళ్ల

విశాలాంధ్ర - ఆలమూరు : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా తొమ్మిది విభాగాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పంచాయతీరాజ్ పురస్కారాల్లో అత్యంత కీలకమైన పేదరిక నిర్మూలన మెరుగైన జీవనోపాధి కల్పన అంశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామం పురస్కారాన్ని అందుకుంది. తొమ్మిది విభాగాల్లో మొదటిదైన పేదరిక నిర్మూలన మెరుగైన జీవనోపాధి కల్పన అంశంలో పినపళ్ళ గ్రామం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించి పురస్కారాన్ని చేజిక్కించుకుంది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఓఎస్‌డి కృష్ణ తేజ ఐఏఎస్ చేతుల మీదుగా సర్పంచ్ సంగీత సుభాష్, పంచాయతీ కార్యదర్శి వీర్రాజు గురువారం ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డుకు ఉభయ గోదావరి, కృష్ణాజిల్లా బెల్ట్‌లో ఎంపికైన ఏకైక గ్రామంగా పినపళ్ళ ఘనత సాధించడం విశేషం. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తమ గ్రామానికి పురస్కారం రావడం ఆనందదాయకమని, ఆదాయ పరంగా చిన్నదైనా, అభివృద్ధి అంశంలో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఈ అవార్డు సాధ్యమైందన్నారు. ఈ పురస్కారానికి ఎంపిక కావడానికి ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు త్వరితగతిన విడుదల చేయడం మొదటి కారణం కాగా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు అందించిన తోడ్పాటు, కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ మార్గదర్శకత్వం ముందుండి నడిపించాయన్నారు. ఓఎన్జీసి అందించిన నిధులతో పాటు స్థానికంగా ఉన్న మిల్లుల యాజమాన్యాలు అందించిన సహకారంతో స్థానికులకు ఉపాధి కల్పన సాధ్యమైందన్నారు. తన సహచరులైన ఎంపీటీసీ పట్టాభి, పంచాయతీ కార్యదర్శి వీర్రాజు, కార్యవర్గ సభ్యులు సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో ఈ అవార్డు సాధ్యమైందని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్, ఓఎన్జీసి అధికారులు, మండల అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆదిత్యలో ముగిసిన ఇంట్రామ్యూరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో 2025కి సంబంధించి ఇంట్రామ్యూరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది, ఇంట్రామ్యూరల్స్ సంబంధించి బాడ్మింటన్, కబడ్డీ, ఖో ఖో, చెస్, వాలీబాల్, పోటీలు నిర్వహించడం జరిగింది. ఖో ఖోలో మొత్తం 10 టీమ్స్ పాల్గొనగా పురుషుల విభాగంలో మొదటి స్థానం ఇసిఈ థర్డ్ ఇయర్ జట్టు, అలాగే రెండవ స్థానం ఎఐఎంఎల్ ఫస్ట్ ఇయర్స్ జట్టు సాధించాయి. మహిళా విభాగంలో ఎఐఎంఎల్ ఫస్ట్ ఇయర్ మొదటి స్థానం, డేటా సైన్స్ ఫస్ట్ ఇయర్స్ రెండో స్థానం సాధించాయి. కబడ్డీలో మొత్తం 6 టీమ్స్ పాల్గొనగా మొదటి స్థానం మెకానికల్ థర్డ్ ఇయర్ జట్టు, రెండో స్థానం మెకానికల్ ఫస్ట్ ఇయర్ జట్టు సాధించాయి. అలాగే బాడ్మింటన్ పురుషులలో మెకానికల్ ఫస్ట్ ఇయర్ టి సురేంద్ర, మహిళలలో ఇసిఈ ఫస్ట్ ఇయర్, పి నదియా మొదటి స్థానాలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎమ్ శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సిలర్ డా ఎస్ రమాశ్రీ, డీన్ ప్రొఫెసర్ వి సత్యనారాయణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధిపతి డా ఎన్ రవి పాల్గొన్నారు.

యానాం నియోజవర్గంలో పుదుచ్చేరి కలెక్టర్ కులోంగొత్తన్ పర్యటన

విశాలాంధ్ర - యానాం : యానం నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా కలెక్టర్ వచ్చారు. ముఖ్యంగా యానాంలో ఉన్న చెత్త సమస్యను క్షుణ్ణంగా పరిశీలించేందుకు యానాం వచ్చినట్లు తెలుస్తుంది. యానాం పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఇతర ఉన్నత అధికారులతో కలిసి యానాం ప్రాంతాన్ని పరిశీలించారు. ముఖ్యంగా ప్రస్తుతం చెత్త సమస్యకు కార ణమైన అంశాలను, డంపింగ్ యార్డ్ పెట్టే ప్రదేశాలను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా యానాం గోపాల్ నగర్ సబ్ స్టేషన్ వద్ద కలెక్టర్ వచ్చే సమయానికి గోపాల్ నగర్ సమీప వాసులు ప్ల కార్డులతో తమ నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ డంపింగ్ యార్డ్ పెట్టవద్దని ప్లకార్డులతో నినాదాలు చేశారు.

ఉత్తమ విద్యార్థినికి సత్కారం

విశాలాంధ్ర - రాజోలు : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాజోలు మండలం శివకోడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని గాడా పుంతలేశ్వరి 572 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. ఈ సందర్భంగా గురువారం శివకోడు గ్రామ పంచాయతీ వద్ద జరిగిన గ్రామసభ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా రామారావు ఆధ్వర్యంలో పుంతలేశ్వరిని సాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. తొలుత పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ రామారావు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సూర్య ప్రకాష్ రావు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ పై మహిళ సంఘాలకు అవగాహన

విశాలాంధ్ర - తాళ్లపూడి : పీఎంసూర్య ఘర్ స్కీంలో చేరితే ఒక్క రూపాయి కూడా కరెంట్ బిల్ కట్టనవసరం ఉండదని తాళ్ల పూడి ట్రాన్స్కో ఏ.ఈ శ్రీనివాస్ తెలిపారు. మండల సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం మంగాయమ్మ ఆధ్వర్యంలో సోలార్‌పై మహిళ సం ఘాలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు సోలార్ కరెంట్ కై ముందుకు రావాలని, ప్రభు త్వం ప్రకటించిన వేలాది రూపాయలు సబ్సిడీని తీసుకోవాలని, ఎస్సి, ఎస్టీ కుటుంబాలకు సోలార్ పూర్తి సబ్సిడీతో లభిస్తుందని వెల్లడించారు. ఈ కార్య క్రమంలో మండలం లోని వివిధ గ్రామాల వివోలు, సి.ఎలు, క్లస్టర్ సీసీ లు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కరప : జాతీయ పంచాయతీ దినోత్సవ వేడుకలను కరప మండలంలో వివిధ గ్రామపంచాయతీ లో ఘనంగా నిర్వహించమని ఎంపీడీవో అనుపమ పేర్కొన్నారు. కరప గ్రామ పంచాయ తీలో పంచాయతీ పాలక సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో కరప మెయిన్ రోడ్డు నందు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుపమ మాట్లాడుతూ 1993లో పంచాయతీరాజ్ చట్టం ఏర్పడి గ్రామ పంచాయతీ లలో గ్రామ స్వరాజ్యం తీసుకురావడం జరిగిందని అనుపమ పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధిని ఆమె కొనియాడారు. మండల పంచాయతీ విస్తరణ అధికారి మాట్లాడుతూ పల్లెల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుందని దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆశాజ్యోతి, ఏవో నరసింహం, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందం, భోగి రెడ్డి గంగాధర్, వైస్ సర్పంచ్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - ఏలేశ్వరం : గ్రామాలలో రెండోవ విడత పండుగ వాతావరణం ఏర్పడిందని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అభివృద్ధే పరమావధిగా ప్రతి పాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పనిచేస్తున్నారని అన్నారు. గడచిన 6 నెలల కాలంలో సుమారు ఒక కోటి 30 లక్షల 25వేల నిధులతో ఏలేశ్వరం మండలంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేసి మండలం మొత్తం సిసి రోడ్లు నిర్మించాలనే ఉద్దేశంతో కాకినాడ జిల్లాలో ఉన్న 21 మండలాల్లోనూ ఏలేశ్వరం మండలం మొట్టమొదటి స్థానం సంపాదించింది అని చెప్పుకోవడానికి గల కారణం శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ కృషే అని ఆయన కొనియాడారు. అంతేకాకుండా గ్రామానికి మరొక గ్రాంటును తీసుకువచ్చి బీటీ రోడ్లు వేసేందుకు ఆమె కృషి చేశారని అన్నారు. ఎన్ఆర్ఇజియస్ నిధుల నుండి రెండు కోట్ల నిధులను తీసుకువచ్చారని, ఇందులో భాగంగా భద్రవరం 5 లక్షల రూపాయలు, లింగంపర్తి 8 లక్షల రూపాయలతో గురువారం ఈ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు వరుపుల తమ్మయ్య బాబు, టిడిపి మండల అధ్యక్షుడు సూతి బూరయ్య, తిరుమాలి ఎంపీటీసీ పసల సూరిబాబు, భద్రవరం ఎంపిటిసి కొప్పుల బాబ్జి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు జ్యోతుల పెదబాబు, టిడిపి నాయకులు బస ప్రసాదు, మైరాల కనకారావు, చిక్కాల లక్ష్మణరావు, పైల శ్రీధర్, సూకతాటి ఈశ్వరుడు ఎంపీడీవో కేవి సూర్యనారాయణ, ఎన్నార్ఈజీఎస్ ఏపీవో, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపం శంకుస్థాపనకు ఏర్పాట్లు

రానున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : కొత్తపల్లి మండలం ఉప్పాడలో వేంచేసియున్న చౌడేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించనున్న టీటీడీ కళ్యాణ మండప శంకుస్థాపన కార్యక్రమానికి అధికారులు ఏర్పాటులు సిద్ధం చేస్తున్నారు. టీటీడీ, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న కళ్యాణ మండపానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. శంకుస్థాపన ఏర్పాటును అధికారులు, జనసేన పార్టీ నాయకులు పర్యవేక్షిస్తున్నారు.

రూ.2కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - తాళ్ళరేవు : తాళ్ళరేవు మండల పరిధిలోని నీలపల్లి, ఇంజరం గ్రామ పంచాయతీలలో రూ. రెండు కోట్ల అభివృద్ధి పనులను ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. నీలపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 80 లక్షలతో సిసి రహదారి, రూ.40 లక్షలతో మూడు తరగతి గదులు, అలాగే ఇంజరం పంచాయతీలో సుమారు 70 లక్షల వ్యయంతో సీసీ రహదారులు, తరగతి గదుల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ఎం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టెన్త్ టాపర్లును సుబ్బరాజు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, ఎంఈఓ మంగమ్మ, గ్రామ సర్పంచ్ చిట్టూరి నాగమణి, కల్కి మూర్తి, ఎంపిటిసి సభ్యులు దంగేటి సూరిబాబు, వేగేశ్న భాస్కరరాజు, మోపూరి వెంకటేశ్వరరావు, కట్టా త్రిమూర్తులు, ఉంగరాల వెంకటేశ్వరరావు, జార్జిపేట సర్పంచ్ గుత్తుల సత్యవేణి సూర్యనారాయణ, విజయలక్ష్మి, పిల్లి సత్తిబాబు, కాలా సత్తిబాబు, మస్కా రెడ్డి, గోపి, పలువురు టిడిపి, జనసేన, బిజెపిల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు, విద్యార్ధిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మల్లాంలో పర్యటించిన డిహెచ్‌పిఎస్ బృందం

విశాలాంధ్ర - పిఠాపురం : గత కొన్ని రోజుల క్రితం మల్లాం గ్రామంలో అగ్రవర్ణాల వ్యక్తులు దళి తులను సాంఘిక బహిష్కరణ చేయ డాన్ని ఖండిస్తూ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జేవి ప్రభాకర్ గురువారం మల్లాం గ్రామాన్ని పర్యటించి షార్ట్ సర్క్యూట్ గురై మృతిచెందిన పల్లపు సురేష్‌బాబు కుటుంబాన్ని పరామర్శించి సురేష్ చిత్ర పటానికి నివాళి అర్పించారు. ప్రభు త్వం అన్ని విధాల సహాయం అందించే విధంగా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. పిఠాపురం సూర్యరాయ గ్రం థాలయంలో సాకా రామకృష్ణ అధ్యక్ష తన బహిష్కరణ రాజ్యాంగ విరోధమనే అంశం మీద ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మీడియాతో జెవి మాట్లాడారు. నాగరికత విద్య విధానాలతో అభివృద్ధి చెందుతున్న కంప్యూటర్ యుగంలో కూడా సాంఘిక బహిష్కరణ చేయడం రాజ్యాంగం లేనిఅంశం అని ఈ బహి ష్కరణ దళిత హక్కుల పోరాట సమితి తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని, బహిష్కరణకు పాల్పడిన ద్రోహులను కఠినంగా శిక్షించకుండా శాంతి కమిటీ వేయడం జిల్లా కలెక్టర్, ఆర్డీవోని తప్పు పట్టారు. సురేష్ బాబు కుటుంబంలో తన భార్యకి ఉద్యోగం కల్పించాలని పిల్లలకు చదువుకి అయ్యే ఖర్చులు ప్రభుత్వం భరించాలని ఫ్లెక్సీలతో తలదాచుకుంటునందున గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, విశాఖ జిల్లా సమితి అధ్యక్షుడు టైగర్ ఎస్ రాజు, కార్యదర్శి రాంబాబు, లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొడుగు సత్యనారాయణ, 16వ వార్డు కౌన్సిలర్ పెదపాటి రాజేష్ కుమార్, ఆంధ్రా మాల మహానాడు జిల్లా నాయకులు కండవల్లి సుబ్బారావు, దడాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

మిర్తిపాడు పంచాయతీకి దక్కిన పురస్కారం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని మిర్తిపాడు గ్రామ పంచాయతీకి గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ బంగారు సత్యవతి, ఏ ఈ ప్రకాష్‌లకు పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ మండల ఏ ఈ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలజీవన్ మిషన్ లో బాగంగా మిర్తిపాడు గ్రామంలో ఇంటి ఇంటికి కుళాయి కనెక్షన్స్ ఇచ్చినందుకు ఈ పురస్కారాలు అందించారు అని అన్నారు. దీనిపై సర్పంచ్, ఏ ఈ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోవ రాజు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యుదయానికి దోహదం

- ఆర్థిక నిర్వహణ పుస్తకాన్ని ఆవిష్కరించిన నన్నయ ఉపకులపతి

విశాలాంధ్ర - రాజానగరం : విద్యార్థుల ఉన్నతిని దృష్టిలో పెట్టుకొని తమ వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అమ్మి రెడ్డి మల్లిడి రచించిన ఆర్థిక నిర్వహణ పార్యాంశ పుస్తకం విద్యార్థుల అభ్యుదయానికి దోహదపడుతుం దని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ అన్నారు. మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అమ్మిరెడ్డి మల్లిడి రచించిన అంతర్జాతీయ ఆర్థిక నిర్వహణ (ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్) పుస్తకాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి వర్సిటీ ప్రాంగణంలో ఈ నెల 23న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ అమ్మిరెడ్డి రచించిన ఆర్థిక నిర్వహణ అంశాలు పార్యాంశాలు రూపంలో చక్కగా విద్యార్థులకు ఉపయోగపడేలా ఉన్నాయని కితాబిచ్చారు. విసి ప్రసన్నశ్రీ తో పాటు పలువురు వర్సిటీ అధికారులు అమ్మిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ పలువురు అధికారులు డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్, డాక్టర్ ఉమా మహేశ్వరి దేవి, డాక్టర్.జి.రాజేంద్రప్రసాద్, డాక్టర్.ఐ. సత్యనారాయణ రాజు, జి.అలీస్ జాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏలేరు కాలువలో దిగి ఇద్దరు గల్లంతు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని యర్రవరం శివారున ఉన్న ఏలేరు కాలువలో దిగి అమ్మమ్మ మనవడు ఇద్దరు గల్లంతయ్యారు. ఈ మేరకు ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం సుమారు 4 గంటలకు ప్రత్తిపాడు గ్రామానికి చెందిన అరటకోట్ల సత్యవతి(52), ఐదవ తరగతి చదువుతున్న తన కూతురు కొడుకు గొర్స వీర మనోజ్(12)ని తోడు తీసుకుని వెళ్లి సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ఏలేరులో స్నానం ఇద్దరు చేయుచుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయి ఊపిరి ఆడక నీరు త్రాగి ఇరువురు అక్కడికక్కడే చనిపోయారని అన్నారు. వీరమనోజ్ తల్లి ఇచ్చిన రిపోర్ట్ పై స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాల్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం బంధువులకు అప్పగించినట్లు ఆయన తెలియజేశారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారి ప్రక్కన శ్రీ దుర్గా ట్రేడర్స్ ఆఫీస్ దగ్గర రామకుర్తి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు క్రమంగా పెరగడంతో బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వీటిని ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఉచిత మంచినీరు అందించాలని ఆయన కోరారు.

సత్రం భూముల వేలం పాట రద్దు చేయాలి

–దీక్షబోనిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముప్పిడి

విశాలాంధ్ర - రాజానగరం : ఇటీవలే నిర్వహించిన శ్రీ కాండ్రేగుల జోగి జగన్నాథం బహదూర్ పంతులు వారి అన్నదాన సత్రం భూమి వేలం పాట తక్షణమే రద్దు చేయడంతో పాటు వేలం పాటలో కుమ్మక్కై అక్రమంగా లక్షల రూపాయలు పంపిణీపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముప్పిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన రాజానగరంలో దీక్ష చేపట్టారు. దీనిలో భాగంగా గురువారం స్థానిక విలేకర్లకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజానగరం గ్రామంలో కాండ్రేగుల జోగి జగన్నాథం అన్నదాన సత్రంలోని 25 ఎకరాల 16 సెంట్ల భూముల వేలంపాటలో కొంత మంది కుమ్మక్కై ఎక్కువ ధరకు పడాల్సిన వేలం పాటను కొంతమంది పాటదారులు కేవలం ఐదు లక్షల పదహారు వేలకు పాడి, వెంటనే 16 లక్షలకు ఇత రులకు ఇచ్చారని చెప్పారు. సుమారు 80 ఏళ్ళు అక్రమంగా అనుభవించిన వారికి భూమి అప్పగించడానికి వ్యతిరేకంగా, తక్షణమే వేలం పాటలు రద్దుచేసి తిరిగి పాటలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎండో మెంట్ కమిషనర్ కాకినాడ అధికారులు, రాజ మహేంద్రవరం సంబంధిత అధి కారులను కలిసి తిరిగి పాటలు నిర్వహించాలని కోరారని, అయితే సంబంధిత అధికారులు అక్రమార్కుల కొమ్ముకాస్తూ తిరిగి వేలం పాటలు నిర్వహించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఎండోమెంట్ అధి కారులు ఇచ్చిన నిబంధనల ప్రకారం పాటదార్లు ఎవరు ఏ విధమైన బినామీ దారులకు సబ్ లీజు ఇవ్వరాదని , బినామీ పేర్లతో పాత పాటదారులు ఎవరితోని పాడించరాదని,అలా చేసిన ఎడల పాట లను రద్దుచేసి తిరిగి మళ్లీ వేలంపాటలు నిర్వహి స్తామని అధికారులు పాటల సందర్భంగా వేసిన కరపత్రంలో స్పష్టంగా ఉందని చెప్పారు. అధి కారుల ముందే తిరిగి మళ్లీ అక్కడే పాట నిర్వహించి 16 లక్షలకు పాత పట్టాదారుడికి అప్పగించామని, దీంతో అదే సత్రంలో వచ్చిన 11 లక్షల రూపాయలను జనసేన పార్టీ నాయకులు పంచుకున్నారని ఆరోపించారు. న్యాయం కోసం పోరాడుతున్న నాపైన ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు ఒత్తిడి చేస్తూ, వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే తన దీక్షకు టీడీపీ, కాంగ్రెస్ పార్టీ, వైసీపీ, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు మద్దతు ఇచ్చారని, న్యాయం జరిగే వరకూ తిరిగి పాట నిర్వహించే వరకు తన పోరాటం చేస్తానని హెచ్చరించారు.

పాస్‌పోర్ట్ పడిపోయినది

కోటిపల్లి గ్రామం, గాంధీ వీధి, డోర్ నెంబర్ 6-100 నివాసి అయిన చెక్కు వరలక్ష్మి, భర్త రామమూర్తి అను నేను నా పాస్‌పోర్ట్ నెం: Y1465045 ను జిరాక్స్ తీసుకొనుటకు ఇంటి దగ్గర నుండి కె.గంగవరం సెంటర్‌కు వెళ్లినప్పుడు మార్గమధ్యలో జారి పడిపోయినది. దొరికిన వారు తెలియజేయగలరు.

చెక్కు వరలక్ష్మి, భర్త: రామమూర్తి
కోటిపల్లి, గాంధీ వీధి, కె.గంగవరం మండలం.
సెల్ :8179459466

పాస్‌పోర్ట్ పడిపోయినది

రాఘవపురం గ్రామం, మెయిన్ రోడ్, డోర్ నెంబర్ 2-156 నివాసి కుడితి భవాని, భర్త విష్ణు అను నేను నా పాస్‌పోర్ట్ నెం: M3997695 ను జిరాక్స్ తీసుకొనుటకు ఇంటి దగ్గర నుండి కోరుకొండ సెంటర్ కు వెళ్లినప్పుడు మార్గమధ్యంలో జారి పడిపోయినది. దొరికిన వారు తెలియజేయగలరు.

కుడితి భవాని, భర్త: విష్ణు,
రాఘవపురం, కోరుకొండ మండలం.
సెల్ : 9160525188

మారిన వెంకట్రావు సేవలు అజరామరం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

విశాలాంధ్ర – ఏలూరు : సీపీఐ ఏలూరు 15వ డివిజన్ సీనియర్ సభ్యులు,జట్లు, లాగుడు బండ్ల కార్మిక సంఘం నాయకులు మారిన వెంకటరావు సేవలు అజరామరం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు 15వ డివిజన్ సీనియర్ సభ్యులు జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘ నాయకులు మారిన వెంకటరావు అనారోగ్య సమస్యలతో గురువారం మరణించారు. సమాచారం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఏరియా కార్యవర్గ సభ్యులాలు మావూరి విజయ,గొర్లి స్వాతి,ఎన్ ఎఫ్ ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని,కొండేటి రాంబాబు,వాకాడ రాజారావు తదితరులు మారిన వెంకట్రావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి, పార్టీ జెండా కప్పి జోహార్ మారిన వెంకట్రావు,సాధిస్తాం మారిన వెంకటరావు ఆశయాలను అంటూ నినాదాలు ఇచ్చి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేగా ప్రభాకర్ మాట్లాడుతూ మారిన వెంకట్రావు జట్లు లాగుడు బండ్ల సంఘ నాయకుడిగా సంఘ అధ్యక్షుడిగా అనేక సంవత్సరాలు సేవలు అందించారని కమ్యూనిస్టు పార్టీ 15వ డివిజన్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఏటీసీ నాయకునిగా కార్మిక వర్గ పక్షాన జరిగిన ప్రతి ఉద్యమంలోనూ మారిన వెంకట్రావు నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న మారిన వెంకట్రావు అకస్మాత్తుగా మనకు భౌతికంగా దూరం కావడం ఏలూరు నగరంలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలకు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మారిన వెంకట్రావు హమాలీ కార్మికుడిగా ఏలూరు నగరంలో పనిచేస్తూ ఎందరికో సభ్యత్వం ఇచ్చి వారిని కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా మలచడంలో అభిరావాలమైన కృషిని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఆయన చేసిన సేవలను పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఏలూరు నగరంలో కార్మిక వర్గ హక్కుల కోసం జరిగే ఉద్యమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

26న జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్

జయప్రదం చేయాలని సీపీఐ, ఏఐటీయూసీ పిలుపు

విశాలాంధ్ర – ఏలూరు : 139వ మేడే వార్షికోత్సవం, సీపీఐ వంద సంవత్సరాల ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 26వ తేదీన ఏలూరు సిపిఐ జిల్లా కార్యాలయం,స్ఫూర్తి భవన్‌లో జిల్లా ఓపెన్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు కె.కృష్ణ మాచార్యులు, జిల్లా నాయకులు పి.కిషోర్ తెలిపారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో చెస్ టోర్నమెంట్ బ్రోచర్‌ను వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాల సందర్భంగా వాడవాడలా సిపిఐ ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న దన్నారు. మేడే సందర్భంగా ప్రతి ఏటా ఉద్యోగులు, కార్మికులు జెండా ఆవిష్కరణలు, సభలు జరపటమే కాకుండా ఉద్యోగులు కార్మికులు శ్రామికులు అందర్నీ భాగస్వామ్యం చేసే విధంగా ఏఐటీయూసి క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లాలోని చెస్ క్రీడాకారులంతా ఈ పోటీల్లో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి ఎ.అప్పలరాజు, నాయకులు బి. జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర – తూర్పుగోదావరి : ప్రతి ఒక్క ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త రూపుదిద్దుకోవాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన, అందుకు అనుగుణంగా తూర్పు గోదావరి జిల్లాలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అండ్ స్పోక్స్ విధానం కార్యాచరణ లోనికి తీసుకొని రావడం కోసం జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, గ్రీన్ కోర్, ఓ ఎన్ జీ సీ, గెయిల్, ఇతర ఇన్నోవేటివ్ ఏజెన్సీస్, ఎన్ ఐ టిఎ, జెఎన్టియూ ఎక్స్పర్ట్ టీమ్స్, పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ, ఇతర సమన్వయ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం " కార్యాచరణ లక్ష్యంగా" గుర్తించిన వ్యక్తులకు పరిజ్ఞానాన్ని అందించే క్రమంలో, ఆలోచనల నుండి నూతన ఆవిష్కరణలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆవిష్కరణ, వ్యవస్థాపకతలో మార్గదర్శకులను అనుసరించి, పారిశ్రామిక ప్రగతి, తద్వారా ఒక శక్తివంతమైన స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి అడుగులు వేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, ఎన్టీఆర్, తిరుపతి, అనంతపురం జిల్లాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆర్ ఎమ్ సి కమిషనర్ ఆధ్వర్యంలో రెండు ఎకరాల స్థలం గుర్తించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆర్టీజిహెచ్ కమిటీ లో "గ్రీన్ కో " నేతృత్వంలో వ్యవస్థీకరణ ప్రక్రియ పని చెయ్యడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. యువతను, ఆసక్తి ఉన్న రంగాల్లోని వ్యక్తులకు సరైన దిశా నిర్దేశం చేయడం, వారికి తగిన నాలెడ్జి అందించాలని కోరారు. వైద్యం, ఎడ్యుకేషన్, పెట్టుబడులు ఇతర అవసరాల కోసం డబ్బులు వెచ్చించడం లో చూపే శ్రద్ధ పారిశ్రామిక ప్రగతి విధానంలో అనుసరించడం పై ప్రజల్లో చైతన్యం లేదని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. పరస్పర ఆలోచనలు పంచుకోవడం , సూచనలు సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు. ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ (4.0) 2024-2029 ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, జేఎన్టీ యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ గోపాలకృష్ణ, ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ జి రవి కిరణ్ శాస్త్రి, గ్రీన్ కో సీఈవో పి రాంబాబు, ఐ టి ఈ అండ్ సి – ఓ ఎస్డిఆర్. దీప్తి, గెయిల్ అధికారి డి. ప్రభాకర్, ఓ ఎన్ జీ సీ అధికారి ప్రతినిధి జి . శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, డిఆర్డిఏ, మూర్తి ఆర్ఎంసి ఎ కొండల రావు, మెప్మా శ్రీదేవి , పరిశ్రమల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో

అర్జీదారులు 80 శాతం సంతృప్తికరం : జేసీ

విశాలాంధ్ర – నరసాపురం: నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారం, రెవిన్యూ అంశాలపై నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్లు, వీఆర్వోలుతో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను మర్యాదపూర్వకంగా ఆహ్వానించాలన్నారు. వారు ఏ పని మీద వస్తున్నారు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ఐవిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో ఫోను ద్వారా సేకరించిన సంతృప్తి చెందని వారి వివరాలను డేటా ద్వారా సేకరించి కొన్ని సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ అప్పటికప్పుడు పరిష్కరించారు. జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో దరఖాస్తు చేసుకొన్న సమస్యల పరిష్కారంలో 80 శాతం సంతృప్తికరంగా ఉన్నారని అన్నారు. నీటి తీరువా పెండింగ్ బకాయిలను వెంటనే వసూలు చేయాలని చెప్పారు. 22- ఏ ఫైల్స్ సంబంధించి పెండింగ్ ఫైల్స్ పూర్తి చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. 2024-25 సంబంధించి ధాన్యం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్లు అయితం సత్యనారాయణ, రాజ్ కిషోర్, వై.దుర్గా కిషోర్, గ్రంధి పవన్, జి.అనిత కుమారి, రవికుమార్, కే.కనకరాజు, ఆర్డీవో కార్యాలయం ఏవో సిహెచ్ పెద్దిరాజు, కె ఆర్ ఆర్ సి తహసిల్దార్ సాయి కృష్ణ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మాచరమ్మ వారి నూతన ఆలయం ప్రారంభం

- పాల్గొన్న ఎమ్మెల్యేలు గోరంట్ల, నిమ్మకాయల చినరాజప్ప

విశాలాంధ్ర – కడియం : కడియం మండలం మురమండ గ్రామంలో మాచరమ్మ వారి వీధిలో వేంచేసి యున్న శ్రీ మాచరమ్మ నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరుకున్న మాచరమ్మ వారి ఆలయాన్ని భక్తుల సహకారంతో కొద్ది నెలల కాలంలో అన్ని సౌకర్యాలతో నిర్మించడం, అమ్మ వారికి మూడు రోజుల పాటు విశేష పూజలు అభిషేకాలు హోమాలు, గ్రామంలో పల్లకీ సేవ లు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగు రాష్ట్ర ఆరోగ్య విభాగం కార్యదర్శి గోరంట్ల రవికిరణ్, మాధవరాయుడు పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, రాజమహేంద్రవరం పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి ప్రత్తిపాటి రామారావు చౌదరి, మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ దేవళ్ళ రామ్మోహన్ రావు, పట్టికూటి దత్తుడు, మురమండ సాగునీటి సంఘం అధ్యక్షుడు గన్ని పెదబాబి, జేగురుపాడు ఎంపీటీసీ నాగిరెడ్డి సూర్య రామకృష్ణ, ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, నల్లూరి రామకృష్ణ, గద్దే వీర్రాజు, ప్రత్తిపాటి సూరిబాబు, కర్రి చినబాబు, భక్తులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ర్యాలీ

విశాలాంధ్ర – ఆత్రేయపురం : జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన హత్యాకాండను ఖండిస్తూ. అసువులు బాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, స్థానికులతో కలిసి గురువారం సాయంత్రం రావులపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళా వెంకట్రావు సెంటర్ నుంచి జాతీయ రహదారి, రింగ్ రోడ్డుల మీదుగా శాంతి ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ భారతదేశానికి తలమానికంగా నిలిచే కాశ్మీర్‌లో రక్తపాతం సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరాలలో అంతరాయం

విశాలాంధ్ర – కాజులూరు : కాజులూరు మండలంలో విద్యుత్ మరమ్మత్తులలో భాగంగా సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కాకినాడ విద్యుత్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయభాస్కర్ తెలిపారు. గురువారం ఆర్యవటం సబ్ స్టేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో తెలుపుతూ విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అవాంతరాలను తొలగించేందుకు చెట్ల కొమ్మలను తొలగించే పనిలో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 33/11కేవీ కుయ్యేరు సబ్ స్టేషన్ 11కేవీ ఫీడర్స్ పరిధిలో గల దుగ్గుదురు, దుగ్గుదుర్రు పాటి మెకలగరువు, కుయ్యేరు, ఉప్పుమిల్లి, చింతల్లంక, రేగుబడవ, అంద్రంగి గ్రామాలకు మరియు 11కేవీ ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలోగల దుగ్గుదుర్రు, కుయ్యేరు, ఉప్పుమిల్లి, పల్లిపాలెం గ్రామాలలో ఇండస్ట్రియల్ మరియు ఆక్వా ఏరియాలకు ట్రీ ట్రిమ్మింగ్ నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడును కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

కడియం లో కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - కడియం : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా రాజమండ్రి రూరల్, కడియం మండలం, కడియం గ్రామంలో కూటమి నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బిజెపి రాజమండ్రి రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్, మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, మండల జనసేన అధ్యక్షులు ముద్రగడ జమీ, మండల బిజెపి అధ్యక్షులు బొర్రు సుబ్రహ్మణ్యం ల ఆధ్వర్యంలో కూటమి పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. కడియం దేవి సెంటర్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన కిరాతక దాడిని ముష్కర మూకల పిరికిపంద చర్యగా అభివర్ణించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు. ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల ఈశ్వరరావు, కోటికలపూడి వెంకటేశ్వరరావు, కళ్యాణం సూరిబాబు, తమ్మిశెట్టి ప్రసాద్, గారపాటి తాతబ్బాయి, దాసరి ముత్యం, చిక్కాల శీను, కోటిపల్లి వెంకటేశ్వరరావు, మద్రి శంకర్, చల్లా అంజిబాబు, గుర్రాల రామ్మోహన్, లవరాజు, భవాని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొత్తపేట నియోజక వర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన దీక్షలు చేపట్టారు. జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుతో భాగంగా మూడు రోజులపాటు చేపట్టిన నిరసనలలో భాగంగా రావులపాలెంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ముందుగా ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేసి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని బండారు శ్రీనివాస్ తెలిపారు. దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు. దాడి చేసిన వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నేత బండారు సంజీవ్, కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలపై ఉగ్రవాదుల దాడి అమానుషం



విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : జమ్మూ కాశ్మీర్ పెహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 28 మంది పర్యాటకులు మరణించడం బాధాకరమని ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి ఎస్ నగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్టు ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పర్యాటకులపై ముష్కరులు విచక్షణారహితంగా కాల్పు లకు తెగబడ్డారని అన్నారు. చుట్టూ మైదానం కావడంతో కనీసం దాక్కునే వీలు కూడా లేకుండా పోయిందన్నారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం ఏ కఠిన నిర్ణయం తీసుకున్నా దేశ ప్రజలు సంఘటితంగా మద్దతు ఇవ్వాలని అన్నారు. న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారని అన్నారు. ఉగ్రవాదాడిపై సమగ్ర దర్యాప్తు జరిపి ముష్కరులను కఠినంగా శిక్షించడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పహల్గాం దాడిలో దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కడియం : దోషులను కఠినంగా శిక్షించాలని జమాతె ఇస్లామీ హింద్ ఏపీ అధ్యక్షులు ముహమ్మద్ రఫీఖ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలంటూ రాష్ట్రంలో ముస్లిముల అందరిని ఏకం చేయడంలో భాగంగా కడియం గ్రామంలో మసీద్ ఏ కౌసర్ మసీదును ముహమ్మద్ రఫీఖ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పెహెల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే ఇలాంటి దాడులు పునరావృత మౌతు న్నాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రక్షణ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తూ, గత కొద్ది సంవత్సరాలుగా సైన్యంలో ఖాళీలను భర్తీ చేయట్లేదన్నారు. కాశ్మీర్ ప్రజలు ఎంతో సౌమ్యులని, పర్యాటకులను అతిథులుగా చూసే మనస్తత్వం వారిదని అన్నారు. ఈ ఘటన జరగడం ఎంతో దురదృష్టం అంటూ విచారం వ్యక్తం చేశారు. వక్ఫ్ వ్యతిరేక ఉద్యమాన్ని అణగదొక్కడానికి ప్రభుత్వం ఈదాడిని ఒక కారణంగా చూపవచ్చుంటూ ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ తాము చేపట్టిన వక్ఫ్ బోర్డ్ వ్యతిరేక బిల్లు ఉద్యమ నిరసన కార్యక్రమాలను మూడు రోజులపాటు నిలిపివేస్తున్నామన్నారు. ఏప్రిల్ 25 తర్వాత తమ ఉద్యమ కార్యక్రమాలు నిరసనలు యధావిధిగా కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ ఏ కౌసర్ ప్రెసిడెంట్ షేక్ సలీం, సెక్రటరీ సర్వార్ భాషా, షేక్ రఫీమ్, షేక్ లోషన్, షేక్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడులు అమానుషం

విశాలాంధ్ర - అమలాపురం : వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఒక ప్రకటనలో ఇటీవల జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదుల దాడులు అతి బాధాకరమని రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్య నారాయణమూర్తి ఖండించారు. ఇలాంటి దాడులు మరొక్కసారి జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటన హిందువుల మనోభావాలను దెబ్బతీసేలాగా ఉగ్రవాదులు చేస్తున్నారని, భారతీయుల మీద దాడులు చేస్తున్నప్పుడు అన్ని పార్టీలు ఒకే రీతిగా వ్యవహరించాలని, ఈ సంఘటన తెలియగానే హుటాహుటిన భారత ప్రధాని టూర్ రద్దు చేసుకుని వెంటనే కాబినెట్ మీటింగ్ పెట్టి చర్యలు చేపట్టి నందుకు హోమ్ మంత్రికి, రక్షణ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మూగ జీవులకు కాపాడాలి

శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం డా ఉమర్ ఆలీషా

విశాలాంధ్ర - కాకినాడ : మూగ జీవులకు మండు వేసవిలో తిండి గింజలు ఆహారముగాను కొద్దిగా ఒక పాత్రలో కొద్దిగా నీరు పోసి జీవ వైవిధ్యం కాపాడాలని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం డా ఉమర్ ఆలీషా పిలుపు నిచ్చారు. గురువారం ఉదయం కాకినాడ క్లబ్ వద్ద గల కవి శేఖర స్వామి వారి విగ్రహ ప్రాంగణ లో ఉమర్ ఆలీషా డెవలప్‌మెంట్ ట్రస్ట్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పక్షుల చలి వేంద్రం, మజ్జిగ చలి వేంద్రం, పశువుల చలి వేంద్రంలను ఉమర్ ఆలీషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడలో ఉన్న శ్రీరామకృష్ణ అద్వైత ఆశ్రమం వేదాంత ఆచార్య శ్రీ స్వామి కృష్ణానంద, భవర్‌లాల్ జైన్, శ్రీరమేష్ జైన్, అంబలాల్ జైన్, రామచంద్ర రావు, తురగా సూర్యారావు, స్టేట్ మైనారిటీ సెల్ వైస్ ఛైర్మన్ ఎండీ జాగరుద్దీన్ జిలానీ, ఉమర్ అలీషా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ షా ముఖ్య అతిథులుగా పాల్గొని ఉమర్ అలీషా అమృత హస్తములతో మజ్జిగ స్వీకరించారు. భవర్‌లాల్ జైన్, విజయ్ జైన్, ఎంఎస్ఎన్ ఛారిటీస్ ఆర్టీడీ ప్రిన్సిపల్ కాశిన వెంకటేశ్వరరావు విశిష్ట దాతలుగా వ్యవహరించారు. పక్షుల చలి వేంద్రం నిర్వాహకులు సన్యాసిరావు అన్నపూర్ణ దంపతులు, మజ్జిగ చలి వేంద్రం నిర్వాహకులు కొజ్జవరపు వీరభద్రరావు అమ్మాజి దంపతులు, పశువుల చలివేంద్రం నిర్వాహకులు మరిసే నాగేశ్వర రావు, కాకినాడ ఆశ్రమ శాఖ కన్వీనర్ కాకినాడ లక్ష్మి పాల్గొన్నారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరి బాబు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 104 ఆశ్రమ శాఖల ద్వారా 9 లక్షల మంది సభ్యులు మంచినీటి, మజ్జిగ, పక్షుల, పశువుల చలి వేంద్రములు నిర్వహిస్తున్నామని అన్నారు.

ఆహ్లాదకరంగా ఉండే కశ్మీర్‌లో అల్లకల్లోలం

విశాలాంధ్ర - రావులపాలెం : ఆహ్లాదకరంగా ఉండే కశ్మీర్‌లో అల్లకల్లోలం ఉగ్రవాదుల దాడి హేయమైనది. దీనిని ఖండిస్తూ జనసేన కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్, బాబాయ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రావులపాలెం సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని, యువ నాయకులు బండారు సంజీవ్ సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు ఉగ్రవాద నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బండారు సంజీవ్ కోరారు.

ఉగ్రవాదుల దాడి హేయం

వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిపై నియోజవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వైయ స్సార్‌సిపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు శాంతి ర్యాలీ చేపట్టాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం సరైన బదులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ విచక్షణ రహితంగా పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి హేయమన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఉగ్రవాద సంస్థలను అనిచివేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దేశంలో ఇలాంటివి పునరావృతం కాకుండా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గొంతెత్తి నినదించాల న్నారు. తప్పు చేసిన వారిని అణిచివేయాలని పేర్కొన్నారు. భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

జమ్మూకాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై దాడిని ఖండిస్తూ కన్నీటి నివాళి

విశాలాంధ్ర - శంఖవరం : కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జమ్మూ కాశ్మీర్ అనంత నాగ్ జిల్లా పెహల్ గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో 28 మంది పర్యాటకులు చనిపోవడం జరిగింది. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని జనసేన పార్టీ సమన్వయ కర్త,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప దీక్ష శిబిరంలో జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు) కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ పాల్గొని చనిపోయిన వారు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల అధ్యక్షులు గాబు సుభాష్, ఏలేశ్వరం మండల అధ్యక్షులు పెంటకోట మోహన్, టెలికం అడ్వయిజరీ సభ్యులు మేకల కృష్ణ, తలపంటి బుజ్జి, ఎర్రంశెట్టి బాబ్జి, గౌతు లక్ష్మీ, శృంగవరం ఎంపీటీసీ గాది రాజాబాబు, ఎస్ జయబాబు, బంక కోదండ రాంబాబు, పిల్లాపద్మరాజు, పోసిన శ్రీను పెదకాపు విజయ్, అమరాది శివ, అచ్చే వీరబాబు సిరిపురం శ్రీను గుండెం సత్తిబాబు, కర్రి వీరబాబు, ప్రసాద్, జి ప్రసాద్, నరసింహమూర్తి, కొయ్యా శ్రీను, పక్కుర్తి సతీష్, నిర్ల నాగు, సలీమ్, ఆర్ అర్జున్, తుమ్మల సత్యేంద్ర, నాగు, ప్రసాద్, దుర్గ, మధు, త్రినాద్, శేఖర్, సాయిరాం, గఫూర్, ప్రవీణ్, గౌతు బుజ్జి, సతీష్, కోరుప్రోలు రమేష్, నరసింహమూర్తి, వేల్పుల ప్రసాద్, తలపంటి వీరబాబు, సలాది విష్ణు, కుందల సాయి, తలపంటి హనుమంతు, కొయ్యా శ్రీను, కీర్తి కుమార్, పిల్లి దుర్గ, రమేష్, బొజ్జ వెంకటేష్, మరియు నియోజకవర్గ స్థాయి జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కడియంలో కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - కడియం : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా రాజమండ్రి రూరల్, కడియం మండలం, కడియం గ్రామంలో కూటమి నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బిజెపి రాజమండ్రి రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్, మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, మండల జనసేన అధ్యక్షులు ముద్రగడ జమీ, మండల బిజెపి అధ్యక్షులు బొర్ర సుబ్రహ్మణ్యం ల ఆధ్వర్యంలో కూటమి పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. కడియం దేవి సెంటర్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన కిరాతక దాడిని ముష్కర మూకల పిరికిపంద చర్యగా అభివర్ణించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు. ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల ఈశ్వరరావు, కోటికలపూడి వెంకటేశ్వరరావు, కళ్యాణం సూరిబాబు, తమ్మిశెట్టి ప్రసాద్, గారపాటి తాతబ్బాయి, దాసరి ముత్యం, చిక్కాల శీను, కోటిపల్లి వెంకటేశ్వరరావు, మద్రి శంకర్, చల్లా అంజిబాబు, గుర్రాల రామ్మోహన్, లవరాజు, భవాని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొత్తపేట నియోజక వర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన దీక్షలు చేపట్టారు. జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మూడు రోజులపాటు చేపట్టిన నిరసనలలో భాగంగా రావులపాలెంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ముందుగా ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేసి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని బండారు శ్రీనివాస్ తెలిపారు. దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు. దాడి చేసిన వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నేత బండారు సంజీవ్, కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలపై ఉగ్రవాదుల దాడి అమానుషం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 28 మంది పర్యాటకులు మరణించడం బాధాకరమని ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి ఎస్ నగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్టు ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పర్యాటకులపై ముష్కరులు విచక్షణారహితంగా కాల్పు లకు తెగబడ్డారని అన్నారు. చుట్టూ మైదానం కావడంతో కనీసం దాక్కునే వీలు కూడా లేకుండా పోయిందన్నారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం ఏ కఠిన నిర్ణయం తీసుకున్నా దేశ ప్రజలు సంఘటితంగా మద్దతు ఇవ్వాలని అన్నారు. న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారని అన్నారు. ఉగ్రవాదాడిపై సమగ్ర దర్యాప్తు జరిపి ముష్కరులను కఠినంగా శిక్షించడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పహల్గాం దాడిలో దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కడియం : దోషులను కఠినంగా శిక్షించాలని జమాతె ఇస్లామీ హింద్ ఏపీ అధ్యక్షులు ముహమ్మద్ రఫీక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలంటూ రాష్ట్రంలో ముస్లిముల అందరిని ఏకం చేయడంలో భాగంగా కడియం గ్రామంలో మసీద్ ఏ కౌసర్ మసీదును ముహమ్మద్ రఫీక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పెహెల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే ఇలాంటి దాడులు పునరావృత మౌతు న్నాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రక్షణ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తూ, గత కొద్ది సంవత్సరాలుగా సైన్యంలో ఖాళీలను భర్తీ చేయట్లేదన్నారు. కాశ్మీర్ ప్రజలు ఎంతో సౌమ్యులని, పర్యాటకులను అతిథులుగా చూసే మనస్తత్వం వారిదని అన్నారు. ఈ ఘటన జరగడం ఎంతో దురదృష్టం అంటూ విచారం వ్యక్తం చేశారు. వక్ఫ్ వ్యతిరేక ఉద్యమాన్ని అణగదొక్కడానికి ప్రభుత్వం ఈదాడిని ఒక కారణంగా చూపవచ్చుంటూ ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ తాము చేపట్టిన వక్ఫ్ బోర్డ్ వ్యతిరేక బిల్లు ఉద్యమ నిరసన కార్యక్రమాలను మూడు రోజులపాటు నిలిపివేస్తున్నామన్నారు. ఏప్రిల్ 25 తర్వాత తమ ఉద్యమ కార్యక్రమాలు నిరసనలు యధావిధిగా కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ ఏ కౌసర్ ప్రెసిడెంట్ షేక్ సలీం, సెక్రటరీ సర్వార్ భాషా, షేక్ రహీమ్, షేక్ లోషన్, షేక్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడులు అమానుషం

విశాలాంధ్ర - అమలాపురం : వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఒక ప్రకటనలో ఇటీవల జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదుల దాడులు అతి బాధాకరమని రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్య నారాయణమూర్తి ఖండించారు. ఇలాంటి దాడులు మరొక్కసారి జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటన హిందువుల మనోభావాలను దెబ్బతీసేలాగా ఉగ్రవాదులు చేస్తున్నారని, భారతీయుల మీద దాడులు చేస్తున్నప్పుడు అన్ని పార్టీలు ఒకే రీతిగా వ్యవహరించాలని, ఈ సంఘటన తెలియగానే హుటాహుటిన భారత ప్రధాని టూర్ రద్దు చేసుకుని వెంటనే కాబినెట్ మీటింగ్ పెట్టి చర్యలు చేపట్టి నందుకు హోమ్ మంత్రికి, రక్షణ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మూగ జీవులకు కాపాడాలి

శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం డా ఉమర్ ఆలీషా

విశాలాంధ్ర - కాకినాడ : మూగ జీవులకు మండు వేసవిలో తిండి గింజలు ఆహారముగాను కొద్దిగా ఒక పాత్రలో కొద్దిగా నీరు పోసి జీవ వైవిధ్యం కాపాడాలని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం డా ఉమర్ ఆలీషా పిలుపు నిచ్చారు. గురువారం ఉదయం కాకినాడ క్లబ్ వద్ద గల కవి శేఖర స్వామి వారి విగ్రహ ప్రాంగణంలో ఉమర్ ఆలీషా డెవలప్‌మెంట్ ట్రస్ట్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పక్షుల చలి వేంద్రం, మజ్జిగ చలి వేంద్రం, పశువుల చలి వేంద్రంలను ఉమర్ ఆలీషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడలో ఉన్న శ్రీరామకృష్ణ అద్వైత ఆశ్రమం వేదాంత ఆచార్య శ్రీ స్వామి కృష్ణానంద, భవర్‌లాల్ జైన్, శ్రీరమేష్ జైన్, అంబలాల్ జైన్, రామచంద్ర రావు, తురగా సూర్యారావు, స్టేట్ మైనారిటీ సెల్ వైస్ ఛైర్మన్ ఎండీ జాగరుద్దీన్ జిలానీ, ఉమర్ అలీషా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ షా ముఖ్య అతిథులుగా పాల్గొని ఉమర్ ఆలీషా అమృత హస్తములతో మజ్జిగ స్వీకరించారు. భవర్‌లాల్ జైన్, విజయ్ జైన్, ఎంఎస్ఎన్ ఛారిటీస్ ఆర్టీడీ ప్రిన్సిపల్ కాశిన వెంకటేశ్వరరావు విశిష్ట దాతలుగా వ్యవహరించారు. పక్షుల చలి వేంద్రం నిర్వాహకులు సన్యాసిరావు అన్నపూర్ణ దంపతులు, మజ్జిగ చలి వేంద్రం నిర్వాహకులు కొజ్జవరపు వీరభద్రరావు అమ్మాజి దంపతులు, పశువుల చలివేంద్రం నిర్వాహకులు మరిసే నాగేశ్వర రావు, కాకినాడ ఆశ్రమ శాఖ కన్వీనర్ కాకినాడ లక్ష్మి పాల్గొన్నారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరి బాబు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 104 ఆశ్రమ శాఖల ద్వారా 9 లక్షల మంది సభ్యులు మంచినీటి, మజ్జిగ, పక్షుల, పశువుల చలి వేంద్రములు నిర్వహిస్తున్నామని అన్నారు.

ఆహ్లాదకరంగా ఉండే కశ్మీర్‌లో అల్లకల్లోలం

విశాలాంధ్ర - రావులపాలెం : ఆహ్లాదకరంగా ఉండే కశ్మీర్‌లో అల్లకల్లోలం ఉగ్రవాదుల దాడి హేయమైనది. దీనిని ఖండిస్తూ జనసేన కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్, బాబాయ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రావులపాలెం సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని, యువ నాయకులు బండారు సంజీవ్ సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు ఉగ్రవాద నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బండారు సంజీవ్ కోరారు.

ఉగ్రవాదుల దాడి హేయం

వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జమ్మూ కాశ్మీర్ లోని పహల్ గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిపై నియోజవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వైయ స్సార్‌సిపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు శాంతి ర్యాలీ చేపట్టాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం సరైన బదులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ విచక్షణ రహితంగా పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి హేయమన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఉగ్రవాద సంస్థలను అనిచివేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దేశంలో ఇలాంటివి పునరావృతం కాకుండా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గొంతెత్తి నినదించాల న్నారు. తప్పు చేసిన వారిని అణిచివేయాలని పేర్కొన్నారు. భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

జమ్మూకాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై దాడిని ఖండిస్తూ కన్నీటి నివాళి

విశాలాంధ్ర - శంఖవరం : కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జమ్మూ కాశ్మీర్ అనంత నాగ్ జిల్లా పెహల్‌గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో 28 మంది పర్యాటకులు చనిపోవడం జరిగింది. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని జనసేన పార్టీ సమన్వయ కర్త,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప దీక్ష శిబిరంలో జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు) కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ పాల్గొని చనిపోయిన వారు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల అధ్యక్షులు గాబు సుభాష్, ఏలేశ్వరం మండల అధ్యక్షులు పెంటకోట మోహన్, టెలికం అడ్వైజరీ సభ్యులు మేకల కృష్ణ, తలపంటి బుజ్జి, ఎర్రంశెట్టి బాబ్జి, గౌతు లక్ష్మీ, శృంగవరం ఎంపీటీసీ గాది రాజబాబు, ఎస్ జయబాబు, బంక కోదండ రాంబాబు, పిల్లాపద్మరాజు, పోసిన శ్రీను పెదకాపు విజయ్, అమరాది శివ, అచ్చే వీరబాబు సిరిపురం శ్రీను గుండెం సత్తిబాబు, కర్రి వీరబాబు, ప్రసాద్, జి ప్రసాద్, నరసింహమూర్తి, కొయ్యా శ్రీను, పక్కుర్తి సతీష్, నిర్ల నాగు, సలీమ్, ఆర్ అర్జున్, తుమ్మల సత్యేంద్ర, నాగు, ప్రసాద్, దుర్గ, మధు, త్రినాద్, శేఖర్, సాయిరాం, గఫూర్, ప్రవీణ్, గౌతు బుజ్జి, సతీష్, కోరుప్రోలు రమేష్, నరసింహమూర్తి, వేల్పుల ప్రసాద్, తలపంటి వీరబాబు, సలాది విష్ణు, కుండల సాయి, తలపంటి హనుమంతు, కొయ్య శ్రీను, కీర్తి కుమార్, పిల్లి దుర్గ, రమేష్, బొజ్జ వెంకటేష్, మరియు నియోజకవర్గ స్థాయి జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.